https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

బుధవారం | 05-03- 2025 సంపుటి: 15 , సంచిక: 335 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

# 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి



- సీఎంఆర్ డెలివరీ సమయం పొడిగించండి
- 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించండి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి

న్యూఢిల్లీ, మార్చి 4: పౌర సరఫరాల శాఖకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన రూ. 1,891 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రితోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలిశారు. ప్రహ్లాద్ జోషి నివాసంలో ఉదయం, సాయంత్రం రెండుసార్లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2014-15 వానాకాలం సీజన్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు రూ. 1,468.94 కోట్లు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. అప్పట్లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని చెప్పారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్‌లో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని రూ. 343.27 కోట్లను విడుదల చేయాలని కోరారు. 2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫఎసఏ) కింద పంపిణీ చేసిన బియ్యానికి రూ. 79.09 కోట్ల బకాయిలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) గడువును ప్రతినెలా కాకుండా కనీసం నాలుగు నెలలకు పొడిగించాలని కోరారు. అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని అన్నారు.


**4 వేల మెగావాట్ల అనుమతిని పునరుద్ధరించండి**

రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించాలని ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో 4 వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం.. తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖకు సంబంధించి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై ప్రహ్లాద్ జోషితో చర్చించినట్లు తెలిపారు. సుమారు రూ. 2 వేల కోట్లు కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సి ఉందని అన్నారు. బకాయిలు విడుదల చేయాల్సిందిగా కేంద్ర మంత్రిని కోరామన్నారు. అన్ని అంశాలపైనా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

- ఆర్టీసీ అద్దె బస్సులు నిర్వహణ మహిళా సంఘాలదే
- మహిళా దినోత్సవం సందర్బంగా ప్రభుత్వం తీపికబురు
- తొలి విడతగా 150 బస్సులు ప్రారంభోత్సవం
- 77 వేల 220 రూపాయల అద్దెతో ఆర్టీసీకి సేవలు
- మార్చ్ 8న పరేడ్ గ్రౌండ్ లో ప్రారంభోత్సవం
- పాల్గొనున్న సీఎం రేవంత్,డిప్యేటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

PR&RD Department – Funding and Hiring of Buses to Telangana State Road Transport Corporation (TGSRTC) through Mandal Mahila Samakhyas (MMS) – Permission -Accorded - Orders – Issued.

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (RD.2) DEPARTMENT

G.O.Rt.No.137 Dated: 03-03-2025.
Read the following:-

1. G.O.Rt.No.72, PR&RD (RD.2) Dept., Dt:27-01-2025.
2. From the Chief Executive Officer, SERP, Telangana, Lr.No.1612/SERP/FI/TGSRTC/2024, Dated:24-01-2025.

&&&

ORDER:

In the reference 2nd read above, the Chief Executive Officer, SERP, Hyderabad has reported that the following actions were proposed/ initiated and requested further Government for according permission as follows:-

i. 150 Mandal Mahila Samakhyas (MMS) have been identified in 17 Districts of erstwhile Khammam, Karimnagar, Mahabubnagar and Warangal Districts for purchase of 150 buses in phase-I and the remaining 450 buses in next phase.

ii. Monthly hire charges may be fixed at Rs.77,220/- i.e., @15% EMI per month per Bus to be paid by TGSRTC to the concerned Mandal Mahila Samakhyas (MMS).

2. Government after careful examination of the proposal, hereby decide to make the following observations:



హైదరాబాద్, మార్చి 4 ప్రజాకలం ప్రతినిధి

మహిళలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటీశ్వర్లు చేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా మహిళల కోసం ఉచిత బస్ సౌకర్యం అమలు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే,కాగా మరోసారి మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది. ఆర్టీసీలో నడిచి అద్దె బస్సులను మహిళా సంఘాల సాయంతో నడిపించేందుకు తీర్మాణం చేసింది.

తరువాయి 2వ పేజీలో...

# మెదక్ పార్లమెంట్ పై కాంగ్రెస్ ఫోకస్

- సిద్దిపేట,గజ్వేల్ పై ప్రత్యేక దృష్టి
- పార్టీ లైన్ దాటిన నేతలు కతమే
- పదవులు కావాలంటే పదేళ్లు
- గెలుపు ఓటమి పై నేతలతో చర్చ
- సంక్షేమం,అభివృద్ధి పై ఆరా
- రానున్న ఎన్నికల కోసం కసరత్తు



హైదరాబాద్, మార్చి 4 ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో నమ్మకం పోయిందా? అందుకే రాష్ట్ర ఇన్చార్జీలను మార్చి కాంగ్రెస్ లో ప్రక్షాలకు శ్రీకారం చుట్టారా అన్న అనుమానం రాక తప్పదు. రాష్ట్ర ఇన్చార్జీగా మీనాక్షీ నటరాజన్ బాధ్యతలు చేపట్టిన వెంటనే పార్టీని ,నేతలను చక్కదిద్దే ప్రయత్నంలో దూసుకుపోతున్నారు. ఒక్కొక్క పార్లమెంట్ సెగ్మెట్ పై ఆయా నేతలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు, నేతల మద్య ఉన్న విభేదాలను సైతం పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.మెదక్ పార్లమెంట్, మల్కాజిగిరి లోక్ సభ సెగ్మెంట్ పై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమీక్షాసమావేశం నిర్వహించారు. దీనితో పార్టీ గాడి పడనుంది,అటు నేతల మద్య దూరం తగ్గే అవకాశం ఉందని నటరాజన్ భావిస్తుంది. మెదక్ పార్లమెంట్ పరిధిలోని పఠాన్ చెరువు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కాటా శ్రీనివాస్ మద్య విబేధాలు పార్టీకి తీరని నష్టాన్ని తలపెట్టినట్లు గుర్తించారు.దీనితో పార్టీ లైన్ దాటే నేతల పై వేటు తప్పదని హెచ్చరించారు. అంతర్గత విషయాలని గాంధీ భవన్ బయటకు తీసుకపోవద్దని సూచించారు. ప్రత్యేక సమావేశాలు పెట్టి, సోషల్ మీడియాలో పోస్టు చేస్తే ప్రభుత్వానికి, పార్టీకి భగం కలుగుతుందని హెచ్చరించారు.


**గజ్వేల్, సిద్ధిపేట పై కాంగ్రెస్ ఫోకస్**

మెదక్ పార్లమెంట్ పై సమీక్ష నిర్వహించిన మీనాక్షీ మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, మాజీ మంత్రి హరీష్ రావు నియోజకవర్గం సిద్దిపేట పై దృష్టి పెట్టారు. ఆయా నియోజకవర్గాల్లో నేతలు ప్రజల్లోకి వెల్లాలని సూచించారు. నిత్యం ప్రజల మద్య ఉంటూ, వారి సమస్యలు పరిష్కారం చేయాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించాలని దిశానిర్దేశం చేశారు.నామినేటెడ్ పదవులు ఆశించే వారు కాంగ్రెస్ పార్టీలో కనీసం పదేళ్లు పనిచేయాలని స్పష్టం చేశారు,దీనితో ఆ పదవులు ఆశించే వారు ఆలోచనలో పడ్డారని తెలుస్తుంది. ఈ సంమీక్షా సమావేశంలో ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, మెదక్,మల్కాజిగిరి పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,డీసీసీ అధ్యక్షులు,పోటీ చేసిన అభ్యర్థులు,కాంగ్రెస్ అనుబంధ సంఘాల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే వారికి న్యాయం జరుగుతుంది

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- పార్టీ అంశాలు బయట మాట్లాడితే వేటు
- రాహుల్‌ను పీఎం చేసేందుకు కృషిచేయండి: మీనాక్షి నటరాజన్



హైదరాబాద్, మార్చి 4 : "మీరు పదవుల కోసం పైరవీలు చేయాల్సిన అవసరం లేదు. పార్టీ కోసం కష్టపడుతున్న వారి వివరాలను నేనే స్వయంగా తెప్పించుకుంటాను. కచ్చితంగా న్యాయం చేస్తాను" అని.. మెదక్, మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ నేతలకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్

తరువాయి 2వ పేజీలో...

## ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి
రాహుల్‌ను ఉద్దేశించి 'ఎక్స్' వేదికగా కేటీఆర్ వ్యాఖ్యలు
సీసీఐని తుక్కుగా అమ్మడం ప్రజలను వంచించడమేనని ధ్వజం

2లో

## ఎస్ఎల్‌బీసీ కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ

- నేటి నుంచి రోజుకు 800 టన్నుల మట్టి బయటకు
- గల్లంతైన వారి జాడ దొరికిందని పుకార్లు



2లో

# నీళ్లు ఇవ్వరు.. ప్రాజెక్టులూ కట్టుకోనివ్వరా?

## కేంద్రం తీరుపై మంత్రి తుమ్మల మండిపాటు



హైదరాబాద్, మార్చి 4 : కృష్ణా జలాల్లో నీటి కేటాయింపులు చేయకుండా.. గోదావరిలో ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వకుండా తెలంగాణను కేంద్రం ఇబ్బంది పెడుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. నీటి కేటాయింపుల్లో అన్యాయానికి వ్యతిరేకంగానే తెలంగాణ ఏర్పడిందని.. అలాంటి రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష చూపడం తగదన్నారు. రాష్ట్రంలో రాజీవ్‌సాగర్/ఇందిరాసాగర్ ప్రతిపాదించిన చోటే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు చేపట్టారని, ఇప్పటిదాకా రూ. 11వేల కోట్ల దాకా వ్యయం చేశారని తెలిపారు. 36 టీఎంసీల నిల్వతో బ్యారేజీ కట్టుకోవడానికి, 240మెగావాట్ల దాకా జలవిద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి అనుకూలత ఉందన్నారు. ఎన్‌జీటీ ఆదేశాల వల్ల పదేళ్లుగా దీని నిర్మాణం ముందుకెళ్లలేదని గుర్తు చేశారు. తెలంగాణ నీటిపారుదల శాఖలో ఉన్న సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో)కు కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) గుర్తింపు ఏందని, సీడీవో డిజైన్లు తయారుచేశాక, మళ్లీ డిజైన్లు పరిశీలించాలని కేంద్రం మెలిక పెట్టడం తగదని అన్నారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు తక్షణమే సాంకేతిక అనుమతులు ఇవ్వాలని కోరారు.





2లో

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో.. బీజేపీ ముందంజ

- ఆరు రౌండ్లలో 6,931 ఓట్ల ఆధిక్యంలో అంజిరెడ్డి..
- కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గట్టి పోటీ

31,481 ఓట్లతో మూడో స్థానంలో - కొనసాగుతున్న బీఎస్పీ అభ్యర్థి హరికృష్ణ
కరీంనగర్ స్థానంలో హెూరాహెూరీ - మొదటి ప్రాధాన్య ఓట్లలో ఫలితం తేలేది కష్టమే!

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు



2. Government after careful examination of the proposal, hereby decide to make the following observations:

i. TGSRTC has proposed for payment of EMI @ Rs.58,857/- per bus on a monthly basis @ 9.51% rate of interest on the vehicle cost @ Rs.36.00 lakhs (approximately) to Mahila Samakhyas, towards monthly hire charges of Rs.77,220/- as requested by Chief Executive Officer, SERP.

ii. With the proposal of TGSRTC to register the buses in the name of TGSRTC, payment of insurance to these buses will not arise.

iii. Since, buses are proposed to be procured by TGSRTC, constitution of procurement committee does not arise.

3. Further, the Government have decided to permit the Chief Executive Officer, SERP for funding the purchase of 600 Buses by Telangana State Road Transport Corporation (TGSRTC) through Mandal Mahila Samakhyas, and TGSRTC in turn will pay the monthly hire charges @15% EMI before 5th of the every month for 7 years for the amount invested by Mandal Mahila Samakhyas (MMS).

4. Accordingly, Government hereby further permit the Chief Executive Officer, SERP, Hyderabad in the subject matter on the following terms and conditions:

i. Initially 150 Buses shall be funded by the 150 Mandal Mahila Samakhyas (MMS) which are identified by the SERP in 17 Districts of erstwhile Khammam, Karimnagar, Mahabubnagar and Warangal Districts in the first phase-I for purchase by TGSRTC and the remaining 450 buses shall be purchased in next phase.

ii. Buses will be funded by Mandal Mahila Samakhyas (MMS) and will be placed at the disposal with TGSRTC for operations and TGSRTC will hypothecate the Buses to the concerned MMS and register in RC Book.

(P.T.O)

::2::

iii. TGSRTC will pay monthly hire charges @15% EMI before 5th of the every month for 7 years for the amount invested by the Mandal Mahila Samakhyas (MMS).

5. The Chief Executive Officer, SERP, Hyderabad and VC&MD, TGSRTC, Telangana State shall take further necessary action in the matter, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

LOKESH KUMAR D.S.
SECRETARY TO GOVERNMENT (FAC)

To
The Chief Executive Officer, SERP, Hyderabad.
The VC&MD, TGSRTC, Telangana State.
The Accountant General, Telangana, Hyderabad.
The Pay & Accounts Officer, Hyderabad.
Copy to:
The PS to Prl., Secretary to CM.
The P.S. to Minister (PR&RD).
The PS to Minister (Transport).
The PS to CS.
The PS to Spl. Chief Secretary (TR&B).
The P.S. to Secretary (PR&RD).
SF/SC.

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

మొదటి పేజీ తరువాయి...

ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా ఆపథకాన్ని ప్రారంభిస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.మరోవైపు రాష్ట్రప్రభుత్వం అందుకు తగిన జీఓను సైతం విడుదల చేసింది. దీనితో మహిళలు బస్సులకు యాజమానులు కానున్నారు. తొలి విడుదతలో 150 ఆర్టీల అద్దె బస్సులు రోడ్డెక్కనున్నాయి. అందుకోసం 150 మండల సమాఖ్యలకు ఇప్పటికే గుర్తించారు.వారి చే మార్చు 8 వ తేదీని ఈ బస్ లను ప్రారంభిస్తామని జీఓలో తెలిపారు. రాబోయే రోజుల్లో సుమారు 450 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాల చేసే ఆర్టీసీలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఇలా నడిచే ప్రతి బస్సుకు 77 వేల220 రూపాయల అద్దెను కూడా ఆర్టీసీ చెల్లించనుంది. మరోవైపు మహిళలకు ప్రభుత్వం అండగానిలిచి బ్యాంకు గ్యారంటీలు ఇవ్వనుంది. ఈనెల 8న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు ఇతర అధికారులు పాల్గొని మహిళలకు బస్సులను అప్పగించనున్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా సాగితే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కూడా ఈ విధానంకు అనుసరించేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అమలు సాగుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అద్దె బస్సుల నిర్వహణ కార్యక్రమంలో మహిళలను కోటీశ్వర్లను చేస్తుందా లేదా అన్నది భవిష్యత్తులో తేలనుంది. అప్పటి వరకు ఓపిగ్గా ఎదురుచూడాల్సిందే..

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో.. బీజేపీ ముందంజ




## ఆరు రౌండ్లలో 6,931 ఓట్ల ఆధిక్యంలో అంజిరెడ్డి..

## కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గట్టి పోటీ

31,481 ఓట్లతో మూడో స్థానంలో - కొనసాగుతున్న బీఎస్పీ అభ్యర్థి హరికృష్ణ
కరీంనగర్ స్థానంలో హెూరాహెూరీ - మొదటి ప్రాధాన్య ఓట్లలో ఫలితం తేలేది కష్టమే!

**కరీంనగర్, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి):**

కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కూడా ముందంజలో కొనసాగుతోంది. మంగళవారం రాత్రి 12 గంటల వరకు ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. అయితే వరుసగా ఐదు రౌండ్లలో ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6వ, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఇక ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించినట్లు తెలుస్తోంది. ఇంకా నాలుగు రౌండ్లు లెక్కించాల్సి ఉంది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఈ నెల 3న ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా.. ఆ రోజంతా చెల్లని ఓట్లను విభజించి కట్టలు కట్టడానికే సరిపోయింది. మంగళవారం ఉదయం 11.30 గంటలకు అసలు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి మొత్తం 2,52,100 ఓట్లు పోల్ కాగా.. వాటిలో 28,000 ఓట్లు చెల్లుబాటు కానివిగా నిర్ధారించారు. మిగిలిన 2,24,100 ఓట్లను ఒక్కో రౌండ్‌లో 21,000 చొప్పున లెక్కిస్తున్నారు. ఇప్పటివరకు పూర్తయిన ఆరు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 45,401 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 38,470 ఓట్లు లభించాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 31,481 ఓట్లు వచ్చాయి. కాగా, మరికొందరు ఇతరులు, స్వతంత్రులు స్వల్ప ఓట్లతోనే కొనసాగుతున్నారు. ముగ్గురు అభ్యర్థుల మధ్య హెూరాహెూరీ కొనసాగుతుండడంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరూ కోటా ఓట్లను సాధించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తప్పనిసరి అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**కాంగ్రెస్ ధీమాతో ఉన్నా..**

కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో విజయం తనదేనని కాంగ్రెస్ మొదటి నుంచి ధీమాతో ఉంది. కానీ, కాంగ్రెస్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి వరుసగా ఐదు రౌండ్లలో ఆధిక్యం సాధించారు. కాంగ్రెస్ నేతలు ఈ పరిస్థితిని ఊహించలేదు. బీసీ వాదం బలంగా వీచినా తానే మొదటి స్థానంలో నిలుస్తానని భావించిన కాంగ్రెస్ అభ్యర్థి.. ఐదు రౌండ్లలోనూ రెండో స్థానానికే పరిమితం కావలసి వచ్చింది. రెండో ప్రాధాన్య ఓట్లు ఎక్కువగా లభించాయని ప్రచారం జరిగిన బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు ఆ ఓట్లు పెద్దగా లాభించే పరిస్థితి లేకుండా పోయింది. మెజారిటీ ఓట్లు మొదటి ముగ్గురు అభ్యర్థులకే లభిస్తున్న నేపథ్యంలో ఆయనకు రెండో ప్రాధాన్యఓట్లు గెలుపునకు అవసరమైన మేరకు రాకపోవచ్చని, ఆయనకు అనుకూలంగా వచ్చిన రెండో ప్రా?ధాన్యఓట్లు మొదటి ఇద్దరు అభ్యర్థుల వద్దే ఉండడంతో అవి నిరుపయోగమే అవుతాయని భావిస్తున్నారు. ఇక్కడ చెల్లని ఓట్ల వ్యవహారం పెద్ద ప్రహసనంలా మారింది. సాధారణంగా పోలైన ఓట్లలో చెల్లని ఓట్లను గుర్తించి వాటిని తొలగించిన తర్వాత చెల్లిన ఓట్ల ఆధారంగా కోటా ఓటు నిర్ధారిస్తారు. అయితే ఈ నియోజకవర్గంలో చెల్లని ఓట్లను గుర్తించడానికి ఒక రోజంతా సమయం తీసుకున్నా కోటా ఓటును అధికారికంగా ప్రకటించలేకపోయారు. చెల్లని ఓట్ల విషయంలో అభ్యంతరాలు రావడంతో మంగళవారం వాటిని మళ్లీ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సమయంలో కౌంటింగ్ ఏజెంట్లు కొన్ని ఓట్ల విషయంలో అభ్యంతరం తెలిపితే వాటిని తిరిగి పరిశీలిస్తున్నారని సమాచారం. దీనితో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు కోటా ఓటు ఎంతో ప్రకటించే అవకాశం లేదని తెలుస్తోంది.

**బీసీ నేతలకు నిరాశ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశాభంగం**

వరంగల్/నల్లగొండ, మార్చి 4: బీసీ వాదం బలంగా వినిపించారు. బీసీ సంఘాల నేతలూ అంతా ఒక్కతాటిపైకి వచ్చినట్లు కనిపించారు. రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు సహా, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కూడా బీసీ అభ్యర్థులనే గెలిపించాలని పిలుపునిచ్చారు. కానీ, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు మాత్రం అందుకు విరుద్ధంగా వచ్చాయి. ప్రత్యేకించి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించిన వరంగల్-ఖమ్మం-నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో బీసీ వాదంతో బరిలో నిలిచిన అభ్యర్థులు 4వ, 6వ స్థానాలకు పరిమితం కావటం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 20వేల వరకు బీసీ ఓటర్లున్నారని నేతలు ప్రకటించినా.. బీసీ అభ్యర్థులకు మాత్రం ఆ ఓట్లు రాలేదు. బీసీ నినాదం, వాదంతో బరిలో దిగిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కు 3,992 ఓట్లు రాగా ఆయన నాలుగో స్థానంలో నిలిచారు. కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్ 2,141 ఓట్లతో ఆరో స్థానానికి పరిమితమయ్యారు. ఇందుకు కారణం.. కీలకమైన బీసీ నేతలు తలోదారిలో వెళ్లడమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీసీలు ఐక్యంగా ఒకే అభ్యర్థిని బరిలో దించి, నేతలంతా ఐక్యతగా ప్రచారం చేస్తే ఫలితం మరోలా ఉండేదని అంటున్నారు. కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి కొముయ్యకు బీసీ నేతలు మద్దతు ప్రకటించినా.. ఆ గెలుపు కమలం పార్టీ ఖాతాలోనే పడిందనే చర్చ ఉంది. ఇక కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో బీసీ సంఘాలు మద్దతు ప్రకటించిన ప్రసన్న హరికృష్ణ కూడా మూడోస్థానంలో కొనసాగుతున్నారు. దీంతో బీసీ నేతలు ఇకపై పటిష్ఠమైన భవిష్యత్తు కార్యాచరణ రూపొందిచుకోవాలనే అభిప్రాయాలు బీసీల నుంచి వినిపిస్తున్నాయి.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

## కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి

## రాహుల్‌ను ఉద్దేశించి 'ఎక్స్' వేదికగా కేటీఆర్ వ్యాఖ్యలు

## సీసీఐని తుక్కుగా అమ్మడం ప్రజలను వంచించడమేనని ధ్వజం



**హైదరాబాద్, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి):**

బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ప్రజా తీర్పు కోరాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వారితో రాజీనామాలు చేయించి.. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. అలా చేయని పక్షంలో పార్టీ ఫిరాయింపుల గురించి, పార్టీ మారిన వెంటనే అనర్హులను చేసేలా రాజ్యాంగ సవరణ చేస్తామన్న ప్రచారాన్ని మానేయడం మంచిదని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి మంగళవారం 'ఎక్స్' వేదికగా ఆయన వ్యాఖ్యానించారు. కాగా, ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గమని, ఇది ఆదిలాబాద్ ప్రజలను వంచించడమేనని విమర్శించారు. బీజేపీ అంటే నమ్మకం కాదు... అమ్మకం అని ఆరోపించారు. కాగా, ఎండిపోతున్న పంటలకు సాగు నీరు విడుదల చేయకపోతే మంత్రి ఉత్తమ్ కార్యాలయం ముట్టడిస్తామన్న తమ హెచ్చరికలతో ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించిందని కేటీఆర్ తెలిపారు. మిడ్‌మానేర్ నుంచి మల్కపేట రిజర్వాయర్‌లోకి నీటి విడుదలకు చర్యలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్ఎల్‌బీసీ కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ

## నేటి నుంచి రోజుకు 800 టన్నుల మట్టి బయటకు

## గల్లంతైన వారి జాడ దొరికిందని పుకార్లు



నాగర్‌కర్నూల్, మార్చి 4: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. మంగళవారం సాయంత్రానికి బెల్టు పనిచేయడం ప్రారంభం కావడంతో సహాయక చర్యల్లో వేగం పుంజుకుంది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగి 11 రోజులయినా మట్టి తరలింపు ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. లోకో ట్రైన్ ద్వారా టిప్పర్ మట్టిని కూడా బయటకు తేలేకపోతున్నామని సహాయక బృందాలు ఆదివారం టన్నెల్ వద్దకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపాయి. దీంతో యుద్ధ ప్రాతిపదికన కన్వేయర్ బెల్టును పునరుద్ధరించాలని సీఎం ఆదేశించడంతో పనులు చకచకా జరిగిపోయాయి. టన్నెల్‌లో 5 వేల టన్నుల మట్టి ఉందని అంచనా వేస్తుండగా బుధవారం నుంచి బెల్టు ద్వారా రోజుకు 800 టన్నుల మట్టిని బయటకు తేగలుగుతామని సహాయక బృందాలు అంచనా వేస్తున్నాయి. ఆ దిశగా ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. టన్నెల్‌లో గల్లంతైన వారి జాడ దొరికిందని మంగళవారం కూడా పుకార్లు షికార్లు చేశాయి. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలు దొరికాయంటూ వార్తలు ప్రసారం కావడంతో ఉత్కంఠ నెలకొంది.

# అసెంబ్లీ స్పీకర్‌కు 'సుప్రీం' నోటీసులు

## 'ఫిరాయింపుల'పై 22లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశం..

ఐదేళ్లు పూర్తయ్యే వరకూ వాయిదా వేస్తూ ఉంటారా?
తగినంత సమయాన్ని కోర్టు నిర్ణయించాలా? వద్దా?
'తగినంత సమయం'పై మరోసారి సుప్రీం అసహనం
స్పీకర్ కార్యాలయానికి నోటీసులు అందలేదన్న సింఘ్వీ
స్పీకర్ సహా ప్రతివాదులందరికీ నోటీసులిచ్చిన కోర్టు
తదుపరి విచారణ 25కు వాయిదా



న్యూఢిల్లీ, మార్చి 4 : తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్పీకర్ కోణంలో తగినంత సమయమంటే ఇంకెంత అంటూ మరోసారి నిలదీసింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం సహా ప్రతివాదులు అందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22వ తేదీలోపు సమాధానం చెప్పాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరారని, వారిపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ జనవరి 15న సుప్రీంకోర్టులో మూడు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ మూడింటినీ కలిపి మంగళవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌మసీహల ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ఆర్యమ సుందరం, దామా శేషాద్రినాయుడు, న్యాయవాది మోహిత్ రావు, స్పీకర్ కార్యాలయం తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, ముకుల్ రోహత్గీ హాజరయ్యారు.

**ఏడాదవుతున్నా చర్యల్లేవు..**

తొలుత ఆర్యమ సుందరం వాదనలు వినిపిస్తూ.. "గత ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో తొలిసారి ఎమ్మెల్యేల ఫిరాయింపులపై కోర్టును ఆశ్రయించాం. ఆ తర్వాత జూన్‌లో రిట్ పిటిషన్ వేశాం. సుమారుగా ఏడాది కావస్తోంది. నేటికీ స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ బీఫాంపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. మరో ఎమ్మెల్యే ఏకంగా కాంగ్రెస్ పార్టీ కోసం ప్రచారం చేశారు. మిగతా వాళ్లు ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఇది పార్టీ ఫిరాయింపు కాకపోతే మరేమిటి? దీనిపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాం. సింగిల్ బెంచ్ విచారించింది. తగిన సమయం అంటే ఎంతో ఖరారు చేయాలని ఆదేశించింది. దీనికి నాలుగు వారాల సమయం ఇచ్చింది. హైకోర్టు నిర్ణయంపై స్పీకర్ కార్యాలయం అప్పీల్‌కు వెళ్లగా, సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ పక్కన పెట్టింది. కానీ, నేటికీ తగిన సమయం అంటే ఎంతో చెప్పలేదు. స్పీకర్ 'తగిన సమయం'పై సుభాష్ దేశాయ్, కేశం మేఘాచంద్, రాజేంద్ర సింగ్ రాణా కేసుల్లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నాయి. ఆ తీర్పుల ఆధారంగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవచ్చు" అని తెలిపారు.

**అలాంటి నిబంధన ఏమీ లేదు..**

అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఫిరాయింపులపై గత ఏడాది జూలై మొదటి వారంలో స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని, అదే నెల 9 నాటికే కోర్టులో పిటిషన్ కూడా వేశారని చెప్పారు. ఫిర్యాదుకు, పిటిషన్‌కు మధ్య నిర్దిష్ట గడువు ఉండాలని నారిమన్ తీర్పు ఉందని గుర్తుచేశారు. "ఫిర్యాదులు అందగానే స్పీకర్ స్పందించారు. ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. వారి సమాధానం రాగానే నిర్ణయం తీసుకుంటారు. నిర్దిష్ట సమయంలోనే నిర్ణయం తీసుకోవాలన్న నిబంధనేమీలేదు. స్పీకర్ అనేది రాజ్యాంగ బద్ధంగా అత్య ంత ఉన్నత పదవి. అలాంటి స్పీకర్‌కు కోర్టు ఆదేశాలు జారీ చేసే అవకాశం లేదు''అని సింఘ్వీ వాదనలు వినిపించారు.

**ఏళ్ల తరబడి సాగదీస్తారా?**

సింఘ్వీ వాదనలపై జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్రం గా స్పందించారు. "మీ (స్పీకర్) దృష్టిలో తగినంత సమయం అంటే ఎంత? ఇలా ఏళ్ల తరబడి వాయిదాలు వేస్తూ ఉంటారా? ఐదేళ్లు పూర్తయ్యే వరకూ వాయిదాలతో కాలం వెళ్లదీస్తారా? సమయం విషయంలో న్యాయస్థానం కలగజేసుకోవాలా? వద్దా? నిర్దిష్ట సమయాన్ని నిర్ణయించాల్సిన అవసరం ఉందా? లేదా? చట్టసభల గడువు ముగిసే వరకూ నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తామంటే ఎలా? ఆపరేషన్ సక్సెస్.. పేషంట్ డెడ్ అన్నట్టు వ్యవహరిస్తామంటే సరికాదు" అని జస్టిస్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన సింఘ్వీ, రోహత్గీ.. తగిన సమయం, ఫిరాయింపులపై నిర్ణయానికి సంబంధించి స్పీకర్ కార్యాలయానికి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక నోటీసులు అందలేదని చెప్పారు. దీంతో అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం సహా ప్రతివాదులు అందరికీ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టుతోపాటు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రీ నేరుగా నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. నోటీసులపై ఈ నెల 22లోపు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను 25న నిర్వహిస్తామని తెలిపింది. దీన్ని అత్యంత ప్రాధాన్య కేసుగా పరిగణించి 25న తొలి కేసుగా లిస్ట్ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

# కష్టపడే వారికి న్యాయం జరుగుతుంది

మొదటి పేజీ తరువాయి...

మీనాక్షి నటరాజన్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా.. కులగణన ద్వారా అణగారిన కులాలకు జరిగే ప్రయోజనం, వర్గీకరణ అంశాలకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. పార్టీలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, పార్టీ అంతర్గత విషయాలను బయట మాట్లాడితే వేటు పడటం ఖాయమని హెచ్చరించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో.. మెదక్, మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ నేతలతో మంగళవారం ఆమె వేర్వేరుగా సమావేశమయ్యారు. మెదక్ నియోజకవర్గ సమీక్షలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి, పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఇతర నాయకులు పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ రెండు సమావేశాల్లోనూ పార్టీ నేతలకు మీనాక్షి దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియా వేదికగా బీజేపీ, బీఆర్ఎస్‌ను విమర్శించాల్సిన నేతలు.. సొంతపార్టీ నేతలపైనే ఎక్కువగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీలో ఏదైనా అన్యాయం జరిగినా, అంతర్గతంగా సమస్యలున్నా నేరుగా తనకు చెప్పాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు ఎందుకు తగ్గాయంటూ పార్టీ నేతలను ఆమె ఆరా తీయగా.. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి భారీగా బదిలీ అయ్యాయని, ఈ నేపథ్యంలోనే ఓట్లు తగ్గాయని రెండు నియోజకవర్గాల నేతలూ వివరించారు. కాగా.. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు అందుతున్నా సరిగా అందట్లేదంటూ బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందనే విషయాన్ని నేతలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పని చేస్తూ బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలను తిప్పి కొట్టాలని మీనాక్షిసూచించారు. నియోజకవర్గాల ఇన్‌చార్జులు బాధ్యతతో పని చేయాలని.. వారి వల్ల సమస్యలు వస్తే వారిని తొలగిస్తామని స్పష్టంచేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తమను ఇబ్బంది పెడుతున్నారంటూ స్థానిక నేత కాట శ్రీనివాసగౌడ్ ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కారం కోసం వేసిక కమిటీ ఇంతవరకూ నివేదిక ఇవ్వలేదని తెలిపి.. వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి ఆమె.. పాత, కొత్త నేతల సమస్యలు ఉన్న చోట్ల సమన్వయ కమిటీలు వేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న మహేశ్‌కుమార్ గౌడ్.. పార్టీలో కొత్త, పాత నేతలు ఐక్యతతో ముందుకు సాగాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని.. మండల కమిటీల పనితీరుపైనసమీక్ష చేసుకోవాలని సూచించారు.

## తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి

### - జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ



మెట్ పల్లి: ప్రతినిధి మార్చి 04 (ప్రజా కలం) తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీగా గెలుపొంది పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి బహిష్కరణకు గురి అయిన చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న పార్టీ ఇచ్చిన పదవికి వెంటనే రాజీనామా చేసి నీ నిజాయితీని నిరూపించుకోవాలని జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ డిమాండ్ చేశారు. పార్టీ ఇచ్చిన పదవిలో ఉంటూ అదే పార్టీని ముఖ్యమంత్రిని విమర్శించడం సిగ్గుచేటని పదవికి రాజీనామా చేసి మళ్లీ ప్రజా తీర్పు కోరాలని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలతో కుమ్మక్కై న తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ బీసీల కోసం మొసలి కన్నీరు కార్చడం ప్రజలకు అర్థమైందని అన్నారు. బీసీ వాదం పేరిట మొసలి కన్నీరు కార్చి పబ్బం గడిపే ప్రయత్నం చేస్తే ప్రజలు ఉపేక్షించరని వెంటనే రాజీనామా చేయకపోతే రానున్న రోజులలో భారీ మూల్యం చెల్లించక తప్పదని అందే మారుతి బాపూజీ అన్నారు.

## శ్రీ ఎల్లమ్మ దేవాలయ హుండి లెక్కింపు




మెట్ పల్లి: ప్రతినిధి మార్చి04 ( ప్రజా కలం)దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోని మెట్ పల్లి మండలం వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం రూ 4,585, వివిధ సేవా టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం రూ 35,900, మొత్తం కలిపి రూపాయలు : 40,485 ఆదాయం సమకూరిందని తెలిపారు. మిశ్రమ వెండి 15 గ్రాములుగా వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పర్యవేక్షకులు ఎం. రాజమెగిలి, దేవాదాయ శాఖ వివిధ ఆలయాల డిప్యుటేషన్ సిబ్బంది విధులు నిర్వహించగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటి పర్యవేక్షణలో చేపట్టినట్లు కార్యనిర్వహణాధికారి కే.కాంత రెడ్డి గారు తెలిపారు.

## ఈ పాస్ ద్వార మాత్రమే రైతులకు అమ్మకాలు జరపాలి

### - గోదాం ను తనిఖీ చేసిన కలెక్టర్



మెట్ పల్లి: ప్రతినిధి మార్చి 04 (ప్రజా కలం) ఈ పాస్ ద్వార మాత్రమే రైతులకు అమ్మకాలు జరపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ను మంగళవారం నాడు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెట్ పెల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను తనిఖీ చేసి పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రవేట్ ఫర్టిలైజర్స్ ద్వారా ఎలా అమ్మకాలు జరుపుతున్నారు అని వివరాలు తెలుసుకున్నారు. యూరియా బస్తాలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మకాలు జరపాలని అధికారులకు తెలిపారు. స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకొవాలని. పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయాలని సూచించారు. పట్ట పాస్ బుక్ ద్వారా ఎకరాల చొప్పున యూరియా అమ్మకాలు చేపట్టాలని అన్నారు. కలెక్టర్ వెంట, డీఎస్ఒ, డిపిఓ మధన్ మోహన్, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సెక్రెటరీని కలిసిన ఎమ్మెల్యే సంజయ్



మెట్ పల్లి: ప్రతినిధి మార్చి 04 (ప్రజాకలం):తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ అలుగు వర్షిణి ని కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్ లో గల బీఎస్సి ప్రభుత్వ బాలికల వ్యవసాయ కళాశాలని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయానికి కళాశాలను అనుబంధం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు. ఇటీవల కళాశాల విద్యార్థులు రోడ్డుపై బైఠాయించిన విషయాన్ని సెక్రటరీ కి తెలిపారు. విద్యార్థులకు ప్రయోగశాల (ల్యాబ్) ఏర్పాటు, మౌలిక సదుపాయాలు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ సంస్థల పరిధిలో ఉన్న కోరుట్ల మహిళ బీఎస్సి వ్యవసాయ కళాశాల ను రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయంతో అనుబంధం చేయాలని సూచించారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన వనరులు, అధ్యాపకులు, పరిశోధన అవకాశాలకు అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ఈ అనుబంధం ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. సరిపోని కళాశాల పాఠశాల భవన సదుపాయాలు తీవ్రమైన మౌలిక సదుపాయాలు ఈ కళాశాల ఎదుర్కొంటుదని తెలిపారు. బాలికల విద్యార్థులకు ముఖ్యంగా ప్రత్యేక మరుగుదొడ్లు, అదనపు గదుల వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవని వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని తెలిపారు. వ్యవసాయ విద్యకు శిక్షణ, ప్రయోగశాల అవసరం అయినప్పటికీ ఈకళాశాలలో ప్రయోగశాల లేదనిఅత్యా ధుని కపరికరాలతో ఆధునిక ప్రయోగశాల స్థాపనకు అవసరమైన నిధులను అందించాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు..

## విద్యుత్ లైన్‌మన్‌ల సేవలు ప్రశంసనీయం

### ఎన్పీడీసీఎల్ ఎస్ఈ షాలియా నాయక్ - ఘనంగా లైన్ మన్ దివస్ వేడుకలు





మెట్ పల్లి: ప్రతినిధి మార్చి04 (ప్రజా కలం)వినియోగదారుల సేవలో నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో లైన్మెన్ ల పాత్ర ప్రశంసనీయమని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలిని నాయక్ పేర్కొన్నారు. లైన్ మన్ దివస్ సందర్భంగా మెట్ పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ పురోభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు క్షేత్రస్థాయిలో లైన్మెన్ లు అహోరాత్రులు శ్రమించి మంచి సేవలు అందిస్తున్నారని సిబ్బందిని కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైన్మెన్లు పనికి ఉపక్రమించేటప్పుడు ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని, ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. తద్వారా తనతోపాటు ఇతరులను కూడా ప్రమాదాల బారి నుండి రక్షించవచ్చని పేర్కొన్నారు. డీఈ గంగారాం మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు, రంజాన్ తదితర ముఖ్యమైన సందర్భాల్లో అంతరయాలు లేని సరఫరా అందించుటకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం, పరిశ్రమల కొరకు వేలాది కోట్ల విదేశీ పెట్టుబడులకు విద్యుత్ రంగంలో అద్భుతమైన మౌలిక వసతులు కారణమని అందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అవిశ్రాంత కృషి కారణమని ఏడిఈ మనోహర్ తెలిపారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు గతంలో విధుల్లో ఉండి అశువులు బాసిన లైన్మెన్ లకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సేవలో అత్యుత్తమ ప్రతిభ సిబ్బందికి ఎస్ఈ శాలియా నాయక్ మరియు డిఇ గంగారం లు ప్రశంసా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ లు రవి, అజయ్, సబ్ ఇంజనీర్లు రమేష్, అభినయ్, స్రవంతి వివిధ మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాతాదారుల సేవే ఎస్.బి.ఐ లక్ష్యం

### - ఎస్.బి.ఐ ప్రవేశ పెడుతున్న పథకాలపై అవగాహన సదస్సు
### - రాయికల్ ఎస్.బి.ఐ మేనేజర్ దండు పవన్ కుమార్



రాయికల్ మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి)

ఖాతాదారుల వినియోగదారులకు సేవ చేయడమే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యమని రాయికల్ బ్రాంచి మేనేజర్ దండు పవన్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల లలో మంగళవారం ఉపాధ్యాయ బృందం తో బ్యాంకు పక్షాన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ ఖాతాదారుల కు ప్రవేశ పెడుతున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. సంవత్సరానికి రెండు వేలతో నలభై లక్షల ప్రమాద భీమా సౌకర్యం కలదని, పర్సనల్, హౌసింగ్ తదితర లోన్స్ ఆలస్యం లేకుండా సంబంధిత రిక్వైర్మెంట్స్ డాక్యుమెంట్ల ఆధారంగా వెంటనే రుణాలు మంజూరి చేస్తామని, డెబిట్ కార్డు లతో కూడా గల లాభాలను తెలిపారు. హైదరాబాద్ హైడ్రా కూల్చివేత లో ఎస్.బి.ఐ లోన్ మంజూరు చేసిన ఏ ఒక్క ఇల్లు కూడా కూల్చబడలేదని అంత క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో కూడా వినియోగదారుడికి నష్టం జరుగకుండా ఎస్.బి.ఐ జాగ్రత్త వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, బ్యాంకు ఎఫ్.వో హరికృష్ణ, రాజ్యలక్ష్మి–శివకుమార్, ఎద్దండి రమేష్ రెడ్డి, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, నాగలక్ష్మి, స్వర్ణలత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత



మెట్ పల్లి ప్రతినిధి మార్చి04 ( ప్రజా కలం) ప్రతి ఒక్కరు మున్సిపల్ కు చెల్లించాల్సిన ఇంటి పన్ను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లతా సూచించారు. అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లత మెట్పల్లిలో ఇంటి పన్ను నీటి పన్ను ట్రేడ్ లైసెన్స్, ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణ ప్రజలందరూ మున్సిపాలిటీకి కట్టవలసిన ఇంటి పన్ను, నల్లా బిల్లు, ట్రేడ్ లైసెన్స్ సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్, టి పి ఓ రాజేంద్రప్రసాద్, రెవెన్యూ ఆఫీసర్ మిర్జా అజ్మతుల్లా బేగ్, టి పి ఎస్ అశోక్, ఆర్ ఐ అక్షయ్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా లైబ్రరీ నిర్వహించడం అభినందనీయం

### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
### - ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే



మెట్ పల్లి: ( కోరుట్ల) ప్రతినిధి మార్చి04 (ప్రజా కలం)కోరుట్ల పట్టణంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉచితంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లో డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కువ శాతం మహిళలు ఈ పోటీ పరీక్షలలో ఉన్నారని వారికి తన వంతు సహాయంగా పుస్తకాలు అందిస్తామని వివరించారు. ఇతర ఎంట్రన్స్ పరీక్షలలో పోటీపడి 18 మంది ఈ గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సాధించారని, అలాగే మీరు కూడా ధైర్యంగా మంచి ఆలోచనతో చదువుకొని ముందుకు సాగాలని సూచించారు. గ్రంథాలయంలో ఉన్న అన్ని రకాల పుస్తకాలు, దినపత్రికలు, వార్తపత్రికలు, విజ్ఞాన సోపాలు అనేక రకాలైనటువంటి పుస్తకాలను సందర్శించారు. ఉచితంగా విద్యార్థులకు సేవలందిస్తున్న సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయ కమిటీని అభినందించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, అధ్యక్షులు రాస భూమయ్య, ఉపాధ్యక్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి గోడికె రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్నం రాధా, సర్పంచులు గోపంలక్ష్మీనారాయణ, అందెవంశీకృష్ణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ల దరఖాస్తు హార్డ్ కాపీలను సమర్పించాలి

### - జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి

పెద్దపల్లి, మార్చి 04:(ప్రజాకలం ప్రతినిధి)మార్చి 6 లోపు ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీ మహిళలు దరఖాస్తు హార్డ్ కాపీలను సమర్పించాలని జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందిస్తున్నారని, డిసెంబర్ 16 నుంచి 31 వరకు ఉచిత కుట్టు మిషన్ కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం పెద్దపల్లిలో హార్డ్ కాపీలు ఇవ్వని అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత పత్రాలను మార్చి 6 లోపల సమీకృతజిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు రూమ్ నెంబర్232 లో ఉన్న జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు తో పాటు తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డ్ లేదా గ్రామీణ ప్రాంతంలో 1,50,000, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు పెంచకుండా వార్షికాదాయ ధ్రువీకరణ పత్రం, వయసురుజువుగా ఆధార్ కార్డు/ఓటర్ ఐడీ కార్డు, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కచ్చితంగా టైలరింగ్ కోర్స్ నేర్చుకుని టైలరింగ్ సర్టిఫికెట్, 5వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ జతచేస్తూ దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వబడుతుందని, మహిళలు తమ దరఖాస్తు హార్డ్ కాపీలను మార్చి 6 లోగా సమర్పించాలని నిరుద్యోగ నిరుపేద మహిళలు విడా కులు తీసుకున్న మహిళలు వితంతువులు అనాథ మరియు ఒంటరి మహిళలకు ప్రాధాన్య ఇవ్వ పడుతుందని జిల్లా ఇంఛార్జి మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పెద్దపల్లి, మార్చి 04:(ప్రజాకలం ప్రతినిధి)పెద్దపల్లి జిల్లాలో బుధవారం అనగా మార్చి 5వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది, లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.




# ప్రజాకలం

బుధవారం, మార్చి 5, 2025


## నేరరాజకీయాలకు ఫుల్ స్టాప్ లేనట్టేనా

దొంగకే శిక్ష వెయ్యమని దొంగకే చెబితే ఎలా ఉంటుంది..? ఆలోచించండి! కేంద్ర ప్రభుత్వం ధోరణి కూడా అచ్చం అలాగే ఉంది. న్యాయం తన పని తాను చేసుకుపోతుందని చెప్పే ప్రభుత్వం.. రాజకీయ నేతల్లో నేరస్థుల అంశం మాత్రం కోర్టులకు కాదు.. రాజకీయ నాయకులకే వదిలేయమంటోంది. వారికి ఎంత శిక్ష వేయాలన్నది వారే నిర్ణయిస్తారని చెబుతోంది. ఏంటీ విడ్డూరం అనుకుంటున్నారా..? అవును, క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నేతలు.. రాజకీయ పదవులె చేపట్టకుండా, జీవితకాలం నిషేధించడం కఠిన చర్య అవుతుందట! ఇప్పుడున్న ఆరేళ్ల నిషేధం చాలు.. దాని కంటే ఎక్కువ శిక్ష వేయాలంటే అది పార్లమెంట్‌లో ఉన్న రాజకీయ నేతలకే వదిలేయమని మోడీ ప్రభుత్వం మొహమాటం లేకుండా చెబుతోంది. భారతదేశంలో నేరాలు, రాజకీయాలు ఎంతగా ముడిపడి ఉంటాయంటే? క్లీన్ పొలిటీషియన్‌ని భూతద్దంలో పెట్టి వెతకినా కనిపెట్టడం చాలా కష్టం. ప్రస్తుతం, చట్ట సభల్లో కూర్చున్న ప్రజాప్రతినిధుల్లో నేర చరిత్ర ఉన్నోళ్లు ఎంతమందో తెలిస్తే.. షాకవుతాం. అవినీతి, క్రిమినల్ కేసుల్లో దోషులుగా ఉన్నవాళ్లు చాలా మంది పార్లమెంట్, శాసనసభల్లో దర్జాగా కూర్చొని పాలన చేస్తున్నారు. వీళ్లందరి నేరాలూ కోర్టుల్లో రుజువైనా.. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. అధికారం చేపట్టొచ్చు.. అజమాయిషీ చేయొచ్చు. ఇది కరెక్టేనా..? కేంద్ర ప్రభుత్వం తీరు చూస్తుంటే.. "అందులో ఏమంత పాపం ఉంది..? నిరభ్యంతరంగా దోషులు రాజకీయాల్లో ఉండొచ్చని" అన్నట్లుంది. వివిధ క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం చాలా కఠినమైన చర్య అని కేంద్రం భావించింది. ప్రస్తుత చట్టాల ప్రకారం ఆరు సంవత్సరాల అనర్హత కాలం చాలని కేంద్రం, సుప్రీంకోర్టుకు తెలియజేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని.. దేశంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలని కోరుతూ.. న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణలో భాగంగా ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 8, సెక్షన్ 9 రాజ్యాంగ చెల్లుబాటుపై స్పందన తెలియజేయాలని కేంద్రంతో పాటు ఎన్నికల సంఘాన్ని ఈ నెల 10న సుప్రీంకోర్టు కోరింది. ఈ క్రమంలోనే కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో.. అనర్హత కాలాన్ని నిర్ణయించడం పూర్తిగా పార్లమెంటు పరిధిలో ఉంటుందని కేంద్రం పేర్కొంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8 (1) ప్రకారం, అనర్హత కాలం, దోషిగా తేలిన తేదీ నుండి ఆరు సంవత్సరాలు లేదా? జైలు శిక్ష విధించబడితే, విడుదల తేదీ నుండి ఆరు సంవత్సరాలు రాజకీయాల్లో పదవులు చేపట్టకుండా నిషేధం ఉంది. ఇక, సెక్షన్ 9 ప్రకారం, అవినీతి లేదా దేశ ద్రోహం కారణంగా తొలగించిన ప్రభుత్వ ఉద్యోగులను తొలగింపు తేదీ నుండి ఐదు సంవత్సరాల కాలానికి అనర్హులుగా ప్రకటిస్తారు. అయితే, ఈ రెండు సందర్భాలలోనూ అనర్హత కాలం జీవితాంతం ఉండాలని న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ కోరారు. అయితే, కేంద్రం సమర్పించిన న్యాయ సమీక్ష అఫిడవిట్‌లో.. శిక్షల ప్రభావాన్ని నిర్ధిష్ట కాలానికి పరిమితం చేయడం రాజ్యాంగ విరుద్ధం కాదనీ.. ఇది ఇప్పటికే ఉన్న చట్టం ప్రకారం సబబేనని కేంద్రం పేర్కొంది. ఇక, పిటిషనర్ లేవనెత్తిన అంశాలు.. విపరీత పరిణామాలకు దారి తీస్తాయనీ.. నిజానికి, దీనిపై చివరి నిర్ణయం తీసుకోవడం పార్లమెంటు శాసన విధానం పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, పార్లమెంట్ న్యాయ సమీక్షలో, సుప్రీంకోర్టు చట్టాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా కొట్టివేయొచ్చనీ.. కానీ, పిటిషనర్ కోరిన జీవితకాల నిషేధం సబబు కాదనీ కేంద్రం వాదించింది. దీనితో, ఈ అంశం న్యాయ వ్యవస్థకు సంబంధం లేదని పరోక్షంగా తేల్చిచెప్పింది కేంద్రం. ఇక, ప్రస్తుత చట్టాలు రాజ్యాంగపరంగా బలమైనవనీ.. అదనపు అధికార ప్రతినిధ్యం ఏమంత దుర్మార్గం కాదనీ కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అలాగే, దేశ రాజ్యాంగం.. ఇలాంటి అనర్హతలను నియంత్రించే మరిన్ని చట్టాలను రూపొందించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది. ఇందులో భాగంగా? అనర్హతకు కారణాలు, అనర్హత వ్యవధిని నిర్ణయించే అధికారం పార్లమెంటుకు ఉందని తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభలు, శాసన మండలి సభ్యత్వానికి అనర్హతలను వివరించే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 102, 191లను ఉటంకిస్తూ కేంద్రం తన అఫిడవిట్‌లో ఈ వాదనలు చేసింది. అయితే, ఏప్రిల్ 2013లో, సుప్రీంకోర్టు కనీసం రెండేళ్ల జైలు శిక్ష విధించబడిన ఎంపీలు, ఎమ్మెల్యేలను మూడు నెలల అప్పీల్ చేసుకునే అవకాశం లేకుండా వెంటనే సభ నుండి అనర్హులుగా ప్రకటిస్తామని తీర్పు చెప్పింది. కాగా.. నాడు, కేంద్రంలో ఉన్న యుపిఎ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చడానికి ఒక ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ చర్యను పూర్తిగా అర్థంలేనిదని అన్నారు. చివరికి ఆర్డినెన్స్‌ను రద్దు చేశారు. ప్రస్తుత నిబంధనల్లో? ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారం ఒక రాజకీయ నాయకుడు క్రిమినల్ కేసులో దోషిగా తేలితే ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తారు. ఆరేళ్ల తర్వాత తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది. నేరస్థులు రాజకీయాల్లో ఉండకూడదు ? పాలన స్వచ్ఛంగా ఉండాలంటే, క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలినవారిపై శాశ్వత నిషేధం ఉండాలి. ప్రజాస్వామ్యంలో నైతిక విలువలు కాపాడాలి ? రాజకీయ నాయకులు అనేవారు ఎలాంటి మచ్చ లేకుండా ఉండాలి. కేంద్రం సమర్పించిన అఫిడవిట్ తర్వాత.. ఇప్పుడు సుప్రీంకోర్టు దీనిపై తుది తీర్పు ఇవ్వాల్సి ఉంది. కాగా.. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరిగే అవకాశముంది. ఇందులో, సరైన వాదోపవాదాలు జరిగితే.. రాజకీయ నాయకుల అర్హతలు, నిషేధ నిబంధనలపై భవిష్యత్‌లో మార్పులు వచ్చే అవకాశం కూడా ఉంది. కానీ, కేంద్రం దీనిపై స్పష్టంగానే తన అఫిడవిట్‌లో వివరణ ఇచ్చింది కాబట్టి, పార్లమెంట్‌లో చర్చకు వచ్చినా ఏ పార్టీ మార్పు చేయాలని అంగీకరించకపోవచ్చు. ఎందుకంటే, పొలిటికల్‌గా ఎంత శత్రుత్వం ఉన్నా.. అల్టిమేట్‌గా అందరూ రాజకీయ నాయకులే..! నిజానికి, అవినీతిలో కూరుకుపోయిన రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్నాయి. దేశవ్యాప్తంగా జరిగిన సర్వేలు ఈ కుళ్ళిపోయిన నిజాన్ని ఎప్పటి నుండో ఎత్తి చూపుతున్నాయి. ఆ మధ్య.. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులలో దాదాపు 33 శాతం మందిపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీళ్లపైన ఉన్న కొన్ని అభియోగాలు చిన్నవే అయినప్పటికీ.. 20 శాతం మంది ఎంపీల మీద హత్యాయత్నం, ప్రభుత్వ అధికారులపై దాడి, దొంగతనం వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి. రాజకీయాల్లోకి ప్రవేశించడమంటే అవినీతికి పాల్పడడం అన్న అభిప్రాయం ఈ దేశంలో దాదాపు అందిరిలో ఉంది. ఏ ఎన్నికలు చూసుకున్న అధిక శాతం అభ్యర్థులు అయితే కోటీశ్వరులు, లేకపోతే నేరస్తులు. ఆర్థికబలం, అంగబలం లేనివాళ్ళు ఎన్నికల్లో గెలవరనే భావన పార్టీల్లోనే కాదు.. ప్రజల్లో కూడా బలంగా నాటుకుంది. ఆ బలాలు ఉన్న అభ్యర్థిని గ్యారెంటీగా ఏదో ఒక పార్టీవాళ్ళు లాగేసుకోవడం.. వాళ్లను గెలిపించేదాకా ప్రజల్ని ఆకర్షించడం అలవాటుగా మారింది. ప్రజలకు కూడా వేరే ఆప్షన్ లేకుండా పోయింది. నిష్పక్షపాతంగా ప్రభుత్వ విధానాలు అమలు కావు. నేరస్థులు నేతలైతే? ప్రభుత్వ ఉద్యోగుల సమగ్రతపై తీవ్రమైన ప్రభావం ఉంటుంది. ఇది సమాజంలో అవినీతిని పెంచుతుంది. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరును ప్రభావితం చేస్తుంది. సామాజిక అసమానతకు కూడా కారణమవుతుంది. ముఖ్యంగా, సమాజంలో హింసాత్మక సంస్కృతిని పెంచుతుంది. ముఖ్యంగా, దేశానికి వెన్నుముకగా ఉండాల్సిన యువత తప్పుదారి పడుతుంది. ఇలాంటి పాలనా వ్యవస్థ ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని తగ్గిస్తుంది. బదులుగా పార్టీకి మరింత డబ్బు వచ్చి పడుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే.. కర్ణుడి చావుకి సవాలక్షా కారణాలన్నట్లు నేరస్థులు రాజకీయాలను ఏలడానికి చాలా లొసుగులే ఉన్నాయి. అందుకే, నేరస్థులైన రాజకీయ నాయకులను రాజకీయ పోరాటం నుండి దూరంగా ఉంచడానికి పార్లమెంటు ఒక యంత్రాంగాన్ని రూపొందించడం అత్యవసరమని అంటున్నారు నిపుణులు. అలాగే, రాజకీయాలను నేరస్థుల నుండి దూరంగా ఉంచడానికి ప్రజలు కూడా సహకారం అందించాలి. లేకపోతే.. త్వరలోనే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం.. నేరస్థుల నిరంకుశత్వానికి బలైపోతుంది.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన డీఈఓ కె రాము



ఎండపల్లి, మార్చి 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో త్వరలో జరగనున్న 10 వ తరగతి పరీక్షల దృష్ట్యా మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని గదుల ను జిల్లా విద్యాధికారి కె రాము పరిశీ లించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థు ల ను వివరాలు అడిగి తెలుసు కుని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల విద్యాధికారి గుండేటి రామచంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు రవీందర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తున్న మొక్కజొన్న డీలర్స్..

### - రైతుల గోస పట్టించుకోని అధికార యంత్రాంగం
### - వాజేడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చెన్నం స్వామి





మంగపేట మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి)

బహుళ జాతి కంపెనీ యొక్క జొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని వాజేడు మండలం కొంగాల పంచాయతీ పరిధిలోగల రైతులు మొక్కజొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు..పొడపాటి ఆదిలక్ష్మి,ఇల్లెందుల వేణుబాబు,లేగల నాగేశ్వరరావు. మాడుగుల నరసింహారావు, లేగల పెదబాబు,గగ్గూరి సంజీవరావు,ఇల్లెందుల చిరంజీవి మంగళవారం పంట నష్టాన్ని పరిశీలించిన వాజేడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ అనంతరం వారు మాట్లాడుతూ కొంగాల పంచాయతీ పరిధిలోని ఎకరానికి నాలుగు టన్నులు దిగుబడి వస్తుందని మాయమాటలు చెప్పి హైటెక్ కంపెనీల వెంకటాపురం మండలానికి చెందిన డీలర్ తో మాట్లాడి పంట సాగు చేశారు అన్నారు ఆరు కాలం కష్టపడి రైతులు పంట సాగు చేస్తే గింజ కూడా పోసుకోలేదని అన్నారు దిగుబడి రాకపోవడం వల్ల మొక్కజొన్న రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని తెలియజేశారు. ఈ విషయంపై గత వారం రోజుల క్రితం మండల ఏఈఓ రాధిక పరిశీలించి రైతుల దగ్గర నుండి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ నాలుగు ఎకరాలు చేసిన రైతుకి అర ఎకరం నష్టపరిహారం కింద పరిగణంలోకి తీసుకోవడం సరి కాదని వారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు పేట సమ్మాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ వాజేడు మండల వైస్ ప్రెసిడెంట్,లేగల రవి మాదిగ,కార్యదర్శి మాడుగుల జ్యోతి ప్రసాద్ మాదిగ,కేసరి రాజు మాదిగ,మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లేగల.ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై బిఎస్పితో కలిసి రండి

### బి ఎస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడికల శివకుమార్

మంగపేట మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి)

రాజ్యాంగ పరిరక్షణకై బహుజన సమాజ్ పార్టీతో కలిసి రావాలని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి, భద్రాచల నియోజకవర్గ అదనపు ఇంచార్జి తడికల శివకుమార్ అన్నారు. మంగళవారం వాజేడు మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు, వాజేడుమండల ఇన్చార్జి కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసి పాత్రికేయుల ముఖాముఖిలో శివకుమార్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ. రాజ్యాంగ రక్షణకై పాటు పడుతుందని, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 12 నుండి 35 వరకు ఉన్న ప్రాథమిక హక్కుల సంరక్షణకై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాంతంలో 1950 కి పూర్వం నివసిస్తున్నటువంటి అన్ని వర్గాల ప్రజలని ఎస్టీ జాబితాలో చేర్చాలని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగపరంగా చెప్పినప్పటికీ పాలక ప్రభుత్వాలు అది నెరవేర్చటంలో వైఫల్యం చెంది కొన్ని వర్గాల మధ్య అనేక సమస్యలకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 14, ఆర్టికల్ 17, ఆర్టికల్ 21, అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాటి పరిష్కారం కొరకు బహుజన్ సమాజ్ పార్టీలో ఎస్సీలు ఎస్టీలు బీసీలు ఆధిపత్య కులాలలోని పేదలు మహిళలు, బి ఎస్ పి కి రాజ్యాధికారం అందించడం ద్వారా సమస్యలన్ని పరిష్కారం అవుతాయని





పునరుద్ఘాటించారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మత మైనార్టీలు, బహుజన సమాజ్ పార్టీ చేసే సామాజిక ఉద్యమానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ వాజేడు మండల అధ్యక్షునిగా కారం చిరంజీవికి నియామక పత్రాన్ని అందించి నియమించారు. ఈ సందర్భంగా కొండ చరణ్ మాట్లాడుతూ భవిష్యత్తు రాజకీయాలు బహుజన వాదానిదేనని, ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులు అంతా బిఎస్పి తో కలిసి రావాలని కోరారు. అదేవిధంగా కారం చిరంజీవి తన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలు ఇచ్చి నియమించుకున్నారు. వాజేడు మండల ఉపాధ్యక్షులుగా దుర్గం దేవ సహాయం, ప్రధాన కార్యదర్శిగా జనగం కేశవరావు, కోశాధికారి జాడి రామకృష్ణ, కార్యదర్శి సాధనపెల్లి మోహన్ రావు, మండల ఇసీ నెంబర్ కుమ్మరి స్వర బాబు లు నియమించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు సెక్టార్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కావేరి మధు, సప్పిడి సాంబశివరావు, కుమ్మరి ఏసు, సప్పిడి రాంబాబు, సప్పిడి బాబు, ఎస్.కె అజ్జు, గజ్జల శివ, గజ్జల శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గ్రీన్ వుడ్ దశాబ్ది వేడుకలు

### అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు - దిశా నిర్దేశం చేసిన అతిథులు






రాయికల్ మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి)

రాయికల్ పట్టణంలోని గ్రీన్ వుడ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన తాహాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖాయ్యం మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు ఓ లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని దిశగా ముందుకు సాగాలని, తల్లిదండ్రులు కష్టపడి చదివి స్తున్నందున జీవితంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షతో ముందుకు సాగాలని, పేరెంట్స్ ను గురువులను గౌరవించాలని టీవీ సెల్ ఫోన్ సామాజిక మాధ్యమా ల వలన యువత విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని పుస్తకాన్ని అభిమానించి చదివితే దాని వలన అద్భుత జ్ఞానం లభించి ఉన్నత గమ్యానికి చేరుకుంటారని, ఐఐటీ లాంటి సాంకేతిక విద్య ప్రోత్సాహం వచ్చే శిక్షణ అందించడం పాఠశాల చేస్తున్న సాహసం అభినందనీయమని ఆయన అన్నారు అనంతరం విద్యార్థుల చే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి ఆధ్యాత్మికం జానపదం సినిమా పాటలు నృత్య దృశ్యాలు కనుల విందు చేశాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మహేష్ రెడ్డి ,యజ్ఞశ్రీ, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అనిత హెడ్మాస్టర్ రాజేష్.. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, మండల పరిషత్ అధికారి సుష్మ, ప్రభుత్వ వైద్యాధికారి శశాంక్ రెడ్డి, ఆర్ ఐ లు పద్మయ్య,దేవాదాసు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసవి రవి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ కోశాధికారి మచ్చ శేఖర్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్ చింతకుంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా నక్కలగుట్ట నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



రాయికల్ మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శ్రీ నక్కలగుట్ట నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రోజు ఆలయ కమిటీ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వర పుణ్యక్షేత్ర అర్చకులు గిరిధరచార్యుల పర్యవేక్షణలో వెంకటరమణ, వెంకటకృష్ణ సమక్షంలో పూజలు అందుకున్న నృసింహుడు. కల్యాణ మహోత్సవ కార్యక్రమ అనంతరం భక్తులు వారి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు,ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలు స్వీకరించారు. సాయంకాల వేల సతీ సమేతంగా నరసింహ స్వామీ రథంలో భూపతీపూర్ పుర వీదులగుండ బయలు దేరి భక్తులకు దర్శన భాగ్యం కలిగించాడు. ఈ రథోత్సవ కార్యక్రమంలో అధిక మొత్తంలో భక్తులు హాజరై స్వామి వారి కృపకి పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంకోజీ మహేష్, జక్కుల చంద్ర శేఖర్, మహేశ్వర్ రావు, నిమ్మల శేఖర్,ముత్యం రెడ్డి, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు హాజరయ్యారు.

## ఏజెన్సీ లో సర్కార్ భూముల సంతార్పణ



ములుగు: (వెంకటాపురం) మార్చి04 (ప్రజా కలం ప్రతినిధి)ఆదివాసి సంక్షేమ పరిషత్ ది.04-03-2025న వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్న 1/70,పీసా చట్టాలకు వ్యతిరేకంగా వెంకటాపురం (%%) సర్వేనెం 4/1,4/2,68,69 ప్రభుత్వ భూములను కబ్జా చేసి క్రయావిక్రయాలు చేస్తూ భూదందా కి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఏజన్సీ చట్టాలను, కఠినంగా అమలు చేయాల్సిన రెవిన్యూ ఆఫీసర్లు నాటి సర్కార్ పెద్దలు కుమ్మక్కై ప్రభుత్వ భూములను కబ్జా చేసి భూదందాకు తెరలేప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి దర్జాగా బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ,రెవెన్యూ వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వెంకటాపురం (%%) సర్వే నెంబర్లలో సమగ్ర విచారణ జరిపి కబ్జాకు పాల్పడిన గిరిజనేతరులపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేసి ఆ ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని నిరుపేద ఆదివాసులకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, బొగ్గుల రాజ్ కుమార్, సంపత్, పూనెం అర్జున్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబనికి బియ్యం వితరణ



కాల్వ శ్రీరాంపూర్,మార్చి04:(ప్రజాకలం ప్రతినిధి)గంగారం గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్ తల్లి పోలోజు వినోద ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నేదురు రమేష్,కాంగ్రెస్ నాయకులు కూస సతీష్,జునుమాల రాయకొమురయ్య,మాజీ ఎంపీపీ పంపిన బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, వాటర్ బాటిళ్లు పంపిణీ

గోదావరిఖని, మార్చి04: (ప్రజా కలం ప్రతినిధి)


పాలకుర్తి మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి తాటిపాముల రమేష్.. తన పుట్టినరోజు సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిళ్లు అందజేసారు. చాక్లెట్లు పంపిణీ చేశారు. అలాగే రానున్న వార్షిక పరీక్షల దృష్ట్యా పరీక్షల భయం, ఒత్తిడిని అధిగమించడం, మెమరీ టెక్నిక్స్, టైమ్ మేనేజ్ మెంట్, పాజిటివ్ థింకింగ్ పై వ్యక్తిత్వవికాస నిపుణులు దేవి లక్ష్మీ నర్సయ్య, మేజిక్ రాజా, జావిద్ పాషా, టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ గడమల్ల వరలక్ష్మి విద్యార్థులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా తాటిపాముల రమేష్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును తాను చదివిన పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముంజ రాజు గౌడ్, తాటిపాముల కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రవినందన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశ రాజధాని ఢిల్లీలో అలరించిన అక్నాపూర్ కళాకారులు





వికారాబాద్ జిల్లా మార్చి 04 (ప్రజాకలం ప్రతినిధి :)

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగువారి ఖ్యాతిని దేశ రాజధాని ఢిల్లీలో మరియు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో అజరామరం అనే తెలుగు చారిత్రాత్మక పద్య నాటకం తో ఢిల్లీ ప్రజల హృదయాలతో పాటు మన తెలుగువారి హృదయాలలో కూడా నిలిచిపోయారు మన అక్నాపూర్ వాసులు. ఈ నాటకంలో ప్రధాన పాత్రధారులుగా నటించి మెప్పించిన వారిలో మన వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం అక్నాపూర్ గ్రామానికి చెందిన వారు ఉండడం విశేషం. తెలగన రచించిన కావ్యాన్ని అంకితం తీసుకునే అమీన్ ఉల్ ముల్క్ ( అమీర్/న్ ఖాన్) పాత్రలో కవి, రచయిత,తన తండ్రి అనంతరం భాగవతాలు నేర్పే పంతులుగా, సంగీత సాహిత్యాల పట్ల ఎనలేని అభిమానం గలవారు ,పీరంచెరువు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నటువంటి శ్రీ తలారి ఆశీర్వాదం గారు నటించి, తన శ్రావ్యమైన కంఠం తో తెలుగు భాషా గొప్పతనాన్ని చాటి చెప్పే పద్యాలతో పాత్రకు తగ్గట్టు చక్కని రూపంతో ప్రేక్షకులను అలరించారు. అలాగే గోల్కొండ నవాబు ఇబ్రహీం పాదుషా చే సత్కారం పొందినటువంటి ఆసూరి మరింగంటి సింగరాచార్య పాత్రలో ,సంగీత సాహిత్యాల పట్ల అభిరుచిని కలిగినటువంటి వారు,ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు శ్రీ తలారి సురేష్ గారు తన మధుర స్వరంలో చక్కని రాగాలను ఒలికిస్తూ వినసొ%శీ%పుగా పద్యాల ఆలాపన చేసి అందరి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇక కథానాయకుడైన తెలగన యొక్క ప్రియురాలి పాత్రలో అలరించి, అందరిని మెప్పించిన యామిని పాత్రలో శ్రీమతి శ్రీ పసుల మాణెమ్మ మాణయ్య దంపతుల పుత్రుడు హనుమంతు గారు ప్రైవేటు పాఠశాల్లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ,అటు సంగీతంలో తబలను అభ్యసిస్తూ,నటనపై ఆసక్తిని కలిగి పాత్రానుగుణంగా నటించి, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆడవారు సైతం ముక్కున వేలేసుకునే రీతిలో మాట, పాట ,నడక, నటనతో అందరి చేత ఔరా! అనిపించారు. స్త్రీలు స్త్రీ పాత్రలు వేసి మెప్పించడం ఒకెత్తు, ఓ పురుషుడు స్త్రీ పాత్ర పోషించి, స్త్రీల చేతనే పొగడబడడం విశేషమని ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ సుందరి గారు అన్నారు. రాజభటుల పాత్రల్లో తలారి అనురాధ సురేష్ ల కుమారులు హరిచరణ్ ,ఋషికేశ్ లు నటించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, ఆదిలీలా ఫౌండేషన్ ,తెలుగు సాహిత్య కళాపీఠం మరియు అనంత సాహిత్య సాంస్కృతిక వేదికల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నాటకం అజరామరమై నిలుస్తుందని ఆదిలీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ రావు గారు కొనియాడారు. తెలుగు సాహిత్య కళాపీఠం కార్యనిర్వాహక అధ్యక్షులు ఈటెల సమ్మన్న గారు, ప్రధాన కార్యదర్శి పట్టాల అశోక్ గారు నటులపై ప్రశంసల జల్లులు కురిపించారు. తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి గారు పాల్గొని ,ఈ నాటకం తెలంగాణలో 33 జిల్లాల వరకు తీసుకపోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని పాత్రధారుల%శీ%దరినీ అభినందించి, సత్కరించారు. నాటకంలోని ఇతివృత్తం తెలంగాణ ప్రాంతం పొట్లచెరువు నేటి పటాన్చెరువు ప్రాంత నివాసి అయినటువంటి పొన్నికంటి తెలగన నిజాంరాజు అయిన ఇబ్రహీం కుతుబ్ షాహి కాలంలో అచ్చ తెనుగు కావ్యమైనటువంటి యయాతి చరిత్ర రాసి సేనాని అయినా అమీన్ ఖాన్ కు అంకితం ఇవ్వడం, కవికి సత్కారంతోపాటు తాను వలచిన వనితనిచ్చి వివాహం జరిపించడం అనేటువంటి అంశాన్ని ఎంచుకొని తెలగన యొక్క జీవితానికి కొన్ని కల్పనలు జోడించి నవరసభరితంగా నాటకాన్ని తెరకెక్కించారు బహుముఖ ప్రజ్ఞాశాలి, అభినవ దాశరథి బిరుదాంకితులు శ్రీ దోరవేటి చెన్నయ్య గారు. ఈ నాటకానికి లాలిత్య భరితమైన రాగాలను ఎంచుకొని భావానకూలమైనటువంటి రాగాలని సమకూర్చి అద్భుతమైన సంగీతాన్ని అందించారు మల్కనెల్లి లాల్ రెడ్డి గారు. తన ప్రతిభతో అదనపు జోడింపులు చేస్తూ సంగీతాన్ని మరింత రక్తి కట్టించారు. కీబోర్డ్ పై శంకర్ గారు. ఈ నాటకం ఖండాంతరాలకు వ్యాపించి,తెలుగువారి కీర్తి ని చాటాలని పలువురి ప్రముఖుల ఉవాచ. దానికి అనుగుణంగానే రాబోయే రోజుల్లో మలేషియా సింగపూర్లలో కూడా ఈ ప్రదర్శన ఉంటుందని దర్శకులు శ్రీ దోరవేటి గారు అన్నారు. అలాగే మన అక్నాపూర్ ఊరి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తి చేస్తూ ముందుకు సాగుతున్నటువంటి మన గ్రామ కళాకారులకు కూడా అభినందనలు తెలియజేద్దాం.

## పద్మశాలి మహాసభలను విజయవంతం చేయండి



గోదావరిఖని, మార్చి 04: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శివాలయంలో కరపత్రంను విడుదల చేసిన పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీన హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ సభలకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ సభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక మార్కండేయ కాలనీలోని శివాలయంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాయమల్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నిలయ్య, తెలంగాణ పద్మశాలి సేవా సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ బుర్ర లక్ష్మి నారాయణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెటి రాజేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చందు పెగడ, పోపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్, ఆర్ఎస్ మూర్తి, సిరిపురం నరసయ్య, గుండెటి శంకర్, అన్నల్ దాస్ శ్రీనివాస్, బొద్దుల వేణు, కన్నం ప్రభాకర్, రాజేష్, దాసరి శ్రీనివాస్, బండారి స్రవంతి, తౌటం శాంతి, చింతల రాజేందర్, నాగేశ్వర రావు, సోడాల శ్రీను, బొద్దుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



రాయికల్ మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన గొల్లపల్లి వేణు గారి తండ్రి గొల్లపల్లి రాజన్న అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట రాయికల్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమండ్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్రావు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్ గన్నె రాజరెడ్డి ,పడిగెల రవీందర్ రెడ్డి, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,కొండల్ రెడ్డి, బెజ్జంకి మోహన్, బేతి మోహన్ రెడ్డి,సూర విజయ్,అయిండ్లెని భరత్ రెడ్డి,నాగెల్లి గంగారాం,తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్ ..

### - సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశముని శ్రీనివాస్



(నందిగామ మార్చ్ 04 ప్రజాకలం ప్రతినిధి) ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్ తెలియజేసిన కేశమొని శ్రీనివాస్ (సదర్ శ్రీను) విద్యార్థులు అధైర్య పడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాసి తమ బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఇప్పటినుంచి మీ భవిష్యత్తులో మొదటి మెట్టు ప్రారంభమైందని ఆలోచించి మంచి సావాసాలు అలవర్చుకోవాలని పరీక్షలు వ్రాసే విద్యార్థులకు సూచించారు చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు ...

## శ్రీ శివ రామాంజనేయ స్వామి సేవకు పాత్రులైన నందిగామ గ్రామ పెద్దలు

### దేవస్థానంలో నిత్యవసర సదుపాయల ఏర్పాటుపై గ్రామ పెద్దల నిర్ణయం

### ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని భక్తులకు పిలుపు



(నందిగామ మార్చ్ 04 ప్రజాకలం ప్రతినిధి)

నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయ సమస్యల నిమిత్తం మంగళవారం ఉదయం దేవాలయ అధ్యక్షులు వంకాయల నారాయణరెడ్డి (వకీల్) ఆధ్వర్యంలో గ్రామ పెద్దలందరినీ పిలిచి గుడి ఆవరణలో సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో నారాయణరెడ్డి మాట్లాడుతూ పురాతన చరిత్ర కలిగిన ఆలయం శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయం అని ఈ లాంటి ఆలయాన్ని పరిరక్షించాల్సిన అవసరం బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆలయ అభివృద్ధిలో గ్రామస్తులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వి.నారాయణరెడ్డి కోరారు. మండల కేంద్రమైన నందిగామ గ్రామంలోని పెద్దలు భక్తులు దేవాలయంలో ఉన్న ప్రధాన సమస్యలపై చర్చించారు. దేవాలయంలో పనిచేస్తున్న పురోహితులకు జీతభత్యాలు సరైన సమయానికి ఇవ్వలేక ఎన్నో ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉన్న కొంతమంది పెద్దలు ముందుకు వచ్చి ప్రతి నెల ఒకరు చొప్పున పూజారులకు జీతభత్యాలు సరైన సమయానికి అందజేయాలని నిర్ణయించుకున్నారు. మరియు ఆలయానికి కావలసిన నిత్యవసర సదుపాయాలను కల్పించేందుకు గ్రామంలోని కొంతమంది యువకులు యువ నాయకులు ముందుకు వచ్చారు. అలాగే గ్రామస్తులు భక్తులు ముందుకు రావాలని కోరారు. శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయం ఎంతో పురాతన చరిత్ర కలదని,దీనిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దాతలు సైతం దేవాలయ అభివృద్ధికి ముందుకు రావానీ కోరారు. ఈ సమావేశంలో జిల్లెల్ల రామ్ రెడ్డి ,రేగొండ రవీందర్ రెడ్డి ,వంకాయల రామన్న , జిల్లెల్ల వెంకట్ రెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ , చంద్రపాల్ రెడ్డి ,ఎదిరే శ్రీకాంత్ గౌడ్ ,ధార లింగమయ్యా ,చించెట్టి కృష్ణ గౌడ్ , బలిజ లింగమయ్య ,ధార సురేష్ ,అడ్వకేట్ అంజయ్య యాదవ్, సోమ సురేష్ గుప్తా ,శివగాళ్ల సుమన్ ,బొమ్మగాళ్ల నర్సింహ ,ఏకుల వెంకటయ్య ,ప్రభయ్య ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్సై సుధీర్ రావు

రాయికల్ మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి)


విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువులో



రాణించవచ్చు అని రాయికల్ ఎస్సై సుదీర్ రావు అన్నారు. పట్టణంలోని విస్డం హై స్కూల్ నూతన భవనంలో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు కళాబృందం జగిత్యాల వారిచే ఏర్పాటుచేసిన సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు,సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు, ఆధునిక చట్టాలపై అవగాహన అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ గా ఉంటూ తల్లిదండ్రులు గురువులకు గౌరవం ఇస్తేనే భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందవచ్చు అని అన్నారు. అనంతరం హై స్కూల్ విద్యార్థులకు పవర్ ఆఫ్ సెల్ఫ్ కంట్రోల్ అనే అంశం మీద సీనియర్ సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి విద్యార్థులకు అవగాహన కలిగించారు. సామాజిక మాధ్యమాలు టీవీ వీడియో గేమ్స్ ల కంట్రోల్ ఉండాలన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో బయట మీ పిల్లలను వారి ప్రవర్తనను నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. డిజిటల్ కోచ్ లు విశ్వక్సేన్, అమీర్, ఉదయ్ లు తల్లిదండ్రులకు డిజిటల్ ఎడ్యుకేషన్ పై అవగాహన కలిగించారు. సాఫ్ట్ స్కిల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధృవపత్రాలు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఇంపాక్ట్ ట్రేట్నర్ పావని, హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి, అశోక్ పోలీస్ కళాబృందం ఇంచార్జ కమల్ సింగర్ రమేష్ పోషకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మారని అధికారుల తీరు

### - మట్టి ఇసుకతోనే రిటైనింగ్ వాల్ రోడ్డు పనులు
### - బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి




పాలేరు మార్చి 04(ప్రజా కలం న్యూస్) కూసుమంచం మండలం పరిధిలోని మంగళవారం ఎంత చెప్పినా మొరపెట్టుకున్న అధికార తీరులో అధికారుల తీరులో మార్పు రావడంలేదని బిజెపి నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. ఇందుకు కూసుమంచి మండలం లో తుర్కగూడెం, కిస్టాపురమ రహదారి మరొకసారి అధికారుల నిర్లక్ష్యానికి చిరునామా అవుతుంద మీ అన్నారు. గతంలో సీసీ రోడ్ల నిర్మాణంలో, భవన నిర్మాణం పనులు లో వాడిన ఇసుక కంటే మరింత దారుణంగా ఉంది అని తురకగూడెం రోడ్డులో వాడుతున్న ఇసుక ను మంగళవారం నాడు స్థానిక బిజెపి నాయకులు తో కలిసి తురకగూడెం కిష్టాపురం రోడ్డు పనులను పరిశీలించారు. నిర్మాణం పనుల లో భాగంగా నిర్మిస్తున్న కల్వర్ట్ నిర్మాణం పనులు అత్యంత నాసిరకంగా ఉన్నాయి అని వందకు వందశాతం నిర్మాణంలో వాడుతున్న ఇసుక, ఎటువంటి నాణ్యత లేకపోగా,అది మొరాం కంటే దారుణంగా ఉంది ఇంచు మించు మట్టి కు అటు ఇటూ గా ఉంది అని అలాంటి దానిని కల్వర్టు నిర్మాణంలో ఎలా వాడుతున్నారో సంబధిత అధికారులు ప్రజలకు సమాధానం తెలియచేయాలి అన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవటం ప్రజలకు శాపంగా మారుతోంద అని కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజా ధనం లెక్కకు మించి వృధా అవుతుం దన్నారు అధికారులు , కాంట్రాక్టర్ల తో కలసి కుమ్మక్కు అయ్యారు అనిపిస్తుంది అక్కడ నిర్మాణాలు చూస్తుంటే. మంగళవారం నాడు కొన్ని పత్రికల్లో డి ఇ వివరణ ఇస్తూ అక్కడ నిర్మాణాలు ఆపి, ఇసుక మార్చి నాణ్యత తో నిర్మాణం చేపడుతము అని చెప్పిన మాటలు నీటి మూటలు గా మిగిలాయి. స్వయంగా మంత్రి నియోజకవర్గంలో నిర్మాణాలు ఇలా ఉంటే మిగిలిన ప్రాంతాలలో పరిస్థితి ఊహించుకోవచ్చు అన్నారు మంత్రి ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులపై మరియు కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధముగా మరెక్కడా ఇటువంటి నాసిరకం నిర్మాణంలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్

### సీతారామతో గోదావరి కృష్ణా జలాలు అనుసంధానం

### వైరా ప్రాజెక్టులోకి గోదావరి జలాలు - సస్యశ్యామలం కానున్న సాగర్ ఆయకట్టు ప్రాంతాలు

ఖమ్మం మార్చి 04( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని మంగళవారం సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల ప్రజలకు,రైతులకు మరియు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాక అభివృద్ధి చేయటం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయడం జరిగిందని.. దీంతో సాగర్ ఆయకట్ట పరిధిలో రైతులు కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుందని అన్నారు. గోదావరి నది కృష్ణా నదీ జలాల అనుసందానం కోసం ఎంతో మంది రైతులు తమ విలువైన భూములను వదులుకొని ప్రభుత్వానికి సహకరించినందుకు ఆ కాలువలో నీరు రావటం, అదే రోజు భూముల రైతుల ఖాతాల్లోకి డబ్బులు రావడం శుభసూచికమని, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం చాకచక్యంగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి అతి తొందరగా రైతాంగానికి సాగునీరు అందించడంలో, అదే రోజు భూనిర్వాసితులకు డబ్బులు వారి ఖాతాలలో జమ చేసేందకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్ కి ఖమ్మం జిల్లా రైతాంగం తరపున, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. దాదాపు మూడు నియోజక వర్గాల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గరుండి పనులను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ సభ్యులు , జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,యస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బోయిన వేణు,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలికూరి నాగరాజు,గుడెబోయిన వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## కేజీబీవి పాఠశాలను సందర్శించిన చేవెళ్ళ నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్

వికారాబాద్ జిల్లా మార్చి 04(ప్రజాకలం ప్రతినిధి )

నవాబ్ పేట్ మండలంలోని కేజీబీసీ పాఠశాలలో ఎలుకల కాటు గురైన విద్యార్థులను మంగళవారం చేవెళ్ల ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ పరామర్శించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించాలని ఎంఈఓ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కి చెప్పడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కారం చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి ,ఇక్బాల్,సంజీవ్ రెడ్డి , కర్ణం రఘు, గణపురం ప్రసాద్,బందయ్య గౌడ్, శేఖర్, అశోక్,శ్యామ్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.





# వెయ్యేళ్ల చరిత్రలయమే.. వెండికొండ...!

**అద్భుత కళాఖండాలతో ఆలయ నిర్మాణం....! - ఎటు చూసినా ఆహ్లాదకర వాతావరణం...! - కొలిచిన వారికి కొంగు బంగారం...!**
**వారం రోజుల పాటు పార్వతీ పరమేశ్వరుల కనివిని ఎరుగని బ్రహ్మోత్సవాలు...! - 5 వ తేదీ నుంచి 12 వరకు ఉత్సవాలు...!**








**వికారాబాద్ జిల్లా మార్చి 04(ప్రజాకలం ప్రతినిధి:)**

ఆది దంపతులకు నిలయమైన అందమైన ప్రకృతి నడుమ ఆధ్యాత్మిక క్షేత్రంగా విలసిల్లుతూ ..అద్భుతమైన కట్టడాలతో అలనాటి కాకతీయ కళా వైభవానికి ప్రతిరూపంగా నిలుస్తూ... చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా ఎన్నో జ్ఞాపకాలకు మధుర ఘట్టాలను తనలో దాచుకున్న గొప్ప పుణ్యక్షేత్రం ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయం...

**కొలిచిన వారికి కొంగు బంగారం...**

ఎల్లకొండ గుట్టపై వెలసిన పార్వతీపరమేశ్వరులు కొల్చిన వారి కోరికలు తీర్చే కొంగు బంగారంగా నిలుస్తోంది. నిత్యం వందల సంఖ్యలో భక్తులు పార్వతీ పరమేశ్వరులను దర్శించుకొని తమ ముడుపులు, మొక్కలను చెల్లించుకున్నారు. పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్న వారికి వారి కోరికలు తప్పక నెరవేరతాయని ఇక్కడి ప్రజల నమ్మకం. పార్వతీ పరమేశ్వరుల ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపిస్తూ భక్తులకు, విహార యాత్రికులకు మానసిక ప్రశాంతతతో పాటు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

**వెయ్యేళ్ల చరిత్ర...**

ఈ ప్రాంతంలో జైనులు బౌద్ధులు ఎక్కువ నివసించేవారని తెలుస్తున్నది. గుట్టపై కనిపించే జైన విగ్రహాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 12వ శతాబ్దంలో పొట్ల చెరువు ప్రస్తుతం పటాన్ చెరువు పరిపాలించే రాజు జైన మతాన్ని అవలంబించే వాడు తన భార్య వీరశైవ వీరిద్దరి మధ్య చెలరేగిన కలహాలు విపరీతాలకు దారి తీశాయనీ చరిత్రకారులు చెబుతున్నారు. ఇరువర్గాలకు చెందిన పండితులకు మధ్య పాండిత్య పోటీలు నిర్వహించి, ఓడిన వర్గం రాజ్యాన్ని వదిలి వెళ్లాలని షరతులు పెట్టుకున్నారట ఈ దంపతులు. ఈ పోటీల్లో వీరశైవులు విజయం సాధించడంతో ఒప్పందం ప్రకారం అక్కడ నుంచి వెళ్ళిపోయారు. జైనుల స్థావరాలఅన్నింటినీ వీరశైవులు చేజిక్కించుకున్నారు. అంతేకాదు వారికి సంబంధించిన విగ్రహాలను నిర్మాణాలను ధ్వంసం చేశారని ప్రచారం కూడా ఉంది. గుట్టపై ధ్వంసమైన కనిపించే జైన విగ్రహాలు ఊరి మధ్యలో శిథిలావస్థకు చేరిన శంభు లింగేశ్వరాలయం దీనికి ప్రత్యక్ష సాక్ష్యంగా చెబుతారు గ్రామస్థులు. ఆ సమయంలో ఇక్కడికి వచ్చిన సుగ్గలదేవి శైవ మత అభివృద్ధికి నాంది పలికినట్లు వారు చెప్పారు.

**కాకతీయుల కళాభవం....**

కాకతీయులు మొదట జైనులు అనంతరం వారు శైవులుగా మారారు. ఊరి మధ్యలో ఉన్న పురాతన శంభు లింగేశ్వర ఆలయం కాకతీయుల కళా వైభవానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది. ఆలయం నిర్మాణ శైలి అచ్చం ఓరుగల్లులోని రామప్ప దేవాలయాన్ని తలపించడం సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అద్భుత మందిరం శిథిలావస్థకు చేరిపోవడం బాధాకరం. ఆలయం బయట అద్భుతంగా చెక్కబడిన నాగ దేవత శిల్పాలు పడి ఉన్నాయి. స్తంభాలు చెక్కిన తీరు వాటిపై అద్భుతమైన నెలకొల్పిన శైలి కాకతీయులు ఈ దేవాలయ నిర్మాణం పై తీసుకున్న శ్రద్ధను ప్రస్ఫుటంగా తెలియజేస్తున్నది..

**కొండే హద్దు...**

ఎలా అంటే హద్దు. కొండ అంటే గుట్ట. గుట్టనే హద్దుగా కలిసిన ఊరు కాబట్టి... దీనికి ఎల్లకొండ అనే పేరు వచ్చినట్లు స్థానికులు చెప్పారు. పార్వతీపరమేశ్వరులు కొలువై ఉండే కైలాసాన్ని వెండికొండగా ఆదిదంపతులు వెలిసినందునే ఈ ఊరిని వెండికొండగా కూడా పిలిచినట్టు తెలుస్తున్నది

**శ్రీశైలం దాకా సొరంగం...!**

గుట్టపై అమ్మవారి ఆలయం పక్కనే ఒక సొరంగం ఉంది. రెండు ద్వారాలు కలిసిన ఈ సొరంగం గురించి చాలా కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇది సంగారెడ్డి జిల్లా మాందపురం పార్వతి పరమేశ్వర గుట్ట వరకు ఉందని, శ్రీశైలంవరకు మరోదారి ఉన్నదని పెద్దలు చెప్పేవారట. అయితే మనిషి పాకుతూ వెళ్ళ గలిగే అంత సందు మాత్రమే ఉన్న సొరంగంలోకి 4 అడుగుల దూరానికి మించి ఎవ్వరు ముందు కెళ్లేసహాసం చేయలేదట. అయితే ఆత్మరక్షణ కోసం అప్పటి పాలకులు ఆ సొరంగాన్నితవ్వించి ఉంటారనిచరిత్రకారులు చెబుతున్నారు.

**ఈ ఆలయం ఎక్కడ ఉంది... ఎలా వెళ్లాలి....?**

వికారాబాద్ నుండి సుమారు 25 కిలోమీటర్లు, శంకర్ పల్లి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ గ్రామానికి హైదరాబాద్ నుంచి రైలు మార్గం లేదా రోడ్డు మార్గం ద్వారా శంకర్ పల్లి, వికారాబాద్ చేరుకుని అక్కడనుంచే బస్సుల్లోనూ, ఆటోల్లోనూ వెళ్లవచ్చు. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండల కేంద్రం నుంచి ఎల్లకొండ గ్రామానికి రవాణా సౌకర్యం ఉంటుంది. శంకర్ పల్లి రైల్వే స్టేషన్ లో దిగి పదిహేను కిలోమీటర్లు ఆటో లేదా బస్సు ద్వారా చేరుకోవచ్చు. ఒక్కపటి రంగారెడ్డి జిల్లా, నేటి వికారాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామం ఎల్లకొండ. మారుమూల గ్రామం అంటే చిన్న పల్లెటూరు ఏం కాదు. ఒకప్పుడు చుట్టుపక్కల నాలుగైదు గ్రామాలను తన హద్దుల్లోనే కలిపేసుకున్న మేజర్ గ్రామ పంచాయతీ ఎల్లకొండ. ఎన్నో రాజ వంశాల ఏలుబడిలో సిరి సంపదలతో తులతూగింది.

**ఉత్సవాల వివరాలు...**

26 న ఉదయం 8 గంటల నుంచి స్వామివారి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, ధ్వజారోహణం, అఖండ దీపారాధన రాత్రికి జాగరణ, భజనలు చేస్తారు. 5న రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి పుష్పార్చన రాత్రి 9 గంటలకు నందివాహన సేవ. 6న అభిషేకం, శివ సహస్ర నామార్చన, అమ్మవారికి కుంకుమార్చన,రాత్రికి శేషవాహన సేవ. 7న అష్టమి స్వామివారికి, అమ్మవారికి నిత్యార్చనలు,8న నాలుగు గంటలకు పల్లకి సేవ 6 గంటలకు అగ్నిగుండం మహోత్సవం 8న ఉదయం ఎనిమిది గంటలకు రుద్రాభిషేకం,అమ్మవారికి విశేషార్చనలు, 11:00 నుంచి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం. 9న ఉదయం 8 గంటల నుంచి అభిషేకాలు, అర్చనలు సాయంత్రం 6 గంటలకు కలశరోహణం, గుమటం ఎక్కించుట. 10న తెల్లవారుజామున 4 గంటలకు రథోత్సవం, ఉదయం 8 గంటల నుంచి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి లలిత సహస్ర నామార్చన. 11న నిండు జాతర 12న నాగవల్లి (నాగవల్లి) కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ అర్చకులు తెలిపారు.

**అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం...**
**ఆలయ ధర్మకర్తల మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి....**

ఉత్సవాలకు కొన్ని వేల మంది భక్తులు తరలి వస్తారని ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆలయ ధర్మకర్తల మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వారం రోజుల పాటు నిత్యం వేలమంది భక్తులు వస్తారని చెప్పారు. కరోనా మహమ్మారి దృశ్య భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని వారన్నారు.

**ప్రధాన అర్చకులు- మడుపతి నాగేశ్వరయ్య శ్రీ స్వామి....**

జైనులు బౌద్ధులు కాలంనాటి ఎన్నో ఆధారాలు మా ఊరిలో కనిపిస్తున్నాయి. ఇక్కడ తవ్వకాలు జరిపిన శివలింగాలు,శిల్పకళాలు బయటపడుతున్నాయి. మరింత లోతైన వయక్తమవుతున్నాయి .పరిశోధన జరిపేందుకు పురావస్తుశాఖ అధికారులు చొరవ చూపాలి. ఈ పుణ్యక్షేత్రం కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తుంది.

**గొప్ప చరిత్ర గల పుణ్యక్షేత్రం...**
**రావుగారి వెంకట్ రెడ్డి...గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు..ఎల్లకొండ గ్రామం**

మా గ్రామంలో ఉన్న పార్వతీ పరమేశ్వరుల ఆలయం గొప్ప పుణ్యక్షేత్రంగా చెప్పుకోవచ్చు. మా గ్రామంలో హద్దుగా ఉన్న గుట్టపై వెలసిన శివాలయానికి వెయ్యేళ్లకి పైగా చరిత్ర ఉంది. ఇక్కడ బయల్పడిన గృహాలు విగ్రహాల గురించి అధ్యయనం చేస్తే ఊరి చరిత్ర మరింత తెలిసే అవకాశం ఉంది.

**కొలిచిన వారికి కొంగు బంగారం...**
**సుమలత మాణిక్య రెడ్డి...మాజీ ఎంపీటీసీ..**

ఎల్లకొండ పార్వతీ పరమేశ్వర ఆలయం కొలిచిన వారి కోరికలు తీర్చే కొంగు బంగారంగా నిలుస్తోంది. పార్వతీ పరమేశ్వరులను దర్శించి కొని తమ ముడుపులు,మొక్కులు చెల్లించుకుంటారు. ఎటు చూసినా పచ్చని చెట్లు పంటపొలాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఎత్తైన గుట్టపై పార్వతీపరమేశ్వరులు వెయ్యేళ్ళ క్రితం కొలువుదీరారు అని గ్రామస్తులు చెబుతుంటారు.

## నీటి కొరత తలెత్తకుండా
# అధికారులు కృషి చేయాలి



ప్రజాకలం ప్రతినిధి మణుగూరు : వేసవికాలంలో నీటి కొరత ఏర్పడకుండా అధికారులు పనిచేయాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం పంపుహౌస్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. పంపుహౌస్ లోని మోటార్ల యొక్క పనితీరు గురించి, గోదావరి నీటిని వెలికి తీసే ప్రక్రియను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు మోటార్లను మెయింటినెన్స్ చేయాలని, అవసరమైతే స్పేర్ మోటార్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రాబోయే వేసవి కాలం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్, మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన మండలం అధ్యక్షులు గా నలజాల. శ్యామ్ ప్రసాద్



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక మర్చి 04: ఎటపాక బీజేపీ మండల అధ్యక్ష ఎన్నిక నిర్వహించడం జరిగింది. బిజెపి యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే. సతీష్ కుమార్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు పేరాల. రాజు, గుండుపూడి. రమేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ములకలపల్లి. రామకృష్ణ, ఎస్సీ మొర్చా జిల్లా అధ్యక్షులు చింతా.దుర్గారావు, సరియం. శ్రీను మరియు బుయ్యన. సాయి వీరు నలజాల. శ్యామ్ ప్రసాద్ పేరును ప్రతిపాదించగా 21 బూత్ అధ్యక్షులు అందరూ ఏకగ్రీవంగా ఎటపాక మండల అధ్యక్షులుగా నలజాల శ్యాం ప్రసాద్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కత్తి. సత్యం, బూత్ అధ్యక్షులు పి .ప్రసాద్, ఎం .సురేంద్ర, %ఎ%.అంజిబాబు, టీ .రాజ శేఖర్, డి .ముత్యాలరావు, కే .కళ్యాణ్, పి .రమేష్, ఎం .విష్ణు, సోడే.శేఖర్, మడకం.వెంకటేష్, తుర్రం.విజయ్, బి .వంశీ, కాక.సాగర్, కణితి.కళ్యాణ్, జి .నాగేంద్ర, పి .దినేష్, రమేష్, నాగరాజు, శేఖర్, గద్దల.నవీన్, నాంపల్లి.రమేష్ మరియు తుర్రం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ఉండటం నిషేధం
### - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



హనుమకొండ మార్చి 4 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో రేపటి నుండి ఈ నెల 25వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సదా సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు అనుసరించి రేపటి గుంపులు ఉండడం, ర్యాలీలు,సభలు, ధర్నాలు,సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాయి.అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని.ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## నేర నిందితులను పట్టుకోవడంలో పోలీస్ జాగిలం కీలకం
### - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

హనుమకొండ మార్చి 4 ప్రజా కలం ప్రతినిధి

నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు నూతనంగా వచ్చిన పోలీస్ జాగిలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పరిశీలించారు.గత 28వ తేదిన మొయినాబాద్‌లోని పోలీస్ జాగిలాల శిక్షణా కేంద్రంలో ఎనిమిది నెలల శిక్షణను పూర్తి చేసుకోని వచ్చిన ఐదు పోలీస్ జాగిలాలు వరంగల్ కమిషనరేట్ పోలీస్ డాగ్ స్క్వాడ్‌లో చేరి విధులు నిర్వహించేందుకు సిద్ధమయినాయి. ప్రేలుడు పదార్ధాలను పసిగట్టే ఈ ఐదు జాగిలాల్లో మూడు బెల్జియన్ మాలినోస్, రెండు గొల్డెన్ రీట్రీవర్ జాతులకు చెందిన జాగిలాలు,వీటికి రానా,జానీ,దయానా,మాక్స్,కైరో గా నామకరణం చేయడం జరిగింది.నూతనంగా వచ్చిన ఈ జాగిలాలను సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్‌కు హ్యాండ్లర్లు వివరించారు. గతంలోని జాగిలాలు ఎన్నో ప్రేలుడు పదార్ధాలను పసిగట్టడంలో విజయం సాధించాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గుర్తు చేసారు. నూతనంగా వచ్చిన జాగిలాలకు మెరుగైన వసతిని ఏర్పాటు చేయాల్సిందిగా సిపి సంబంధిత అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఆర్.ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్‌తో పాటు హ్యాండ్లర్లు రాజేష్ కుమార్,వెంకన్న,సురేష్,దిలిప్‌లు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో కోర్ కంపెనీలకు ప్రాంగణ నియామకాలు



పాలేరు మార్చి 04(ప్రజా కలం న్యూస్)

పొన్నేకల్ గ్రామం లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్లేస్మెంట్స్ లో డెన్మార్క్ దేశానికి చెందిన డాన్ బోస్ కంపెనీ లో 58 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని కళాశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు తెలిపారు. ఈ నియామకాలు పూర్తిగా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విద్యార్థులు మాత్రమే నిర్వహించినట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్, మాట్లాడుతూ ఐటీ కంపెనీలకు సమానంగా కోర్ కంపెనీలను కూడా నియామకాలకు ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే ప్రీమియర్ ఎనర్జీ లిమిటెడ్ హైదరాబాద్ కి 135 మంది ఎంపికయ్యారని, ఈరోజు డాన్ బోస్ కంపెనీలో 58 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, దీంట్లో ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు 39 మంది ఎలక్ట్రికల్ విద్యార్థులు 9 మంది మెకానికల్ విద్యార్థులు 10 మంది సెలక్ట్ అయ్యారని తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక మాట్లాడుతూ కోర్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు మౌలిక సదుపాయాల అభివృద్ధి, చిప్‌ల తయారీ డిమాండ్, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలలో వస్తున్న మార్పులు వలన కోర్ బ్రాంచ్‌లలోని వారికి ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కోర్ కంపెనీలు సృష్టిస్తున్నాయి అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మురళీకృష్ణ మాట్లాడుతూ కోర్ కంపెనీలు భవిష్యత్తుకు భరోసానిస్తున్నట్లు ఎలక్ట్రిక్ పరికరాల డిజైనింగ్ తయారీ, టెస్టింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, చీప్ డిజైన్ ఆటోమొబైల్ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని అంది వచ్చిన అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని అని అన్నారు. కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ సబ్జెక్టుపై పట్టు సాధించడంతోపాటు ప్రాక్టికల్ నైపుణ్యం కలిగిన విద్యార్థులు కొలువులు సాధించడం ఖాయమని చెప్పారు. కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ టెక్నాలజీ రోజు రోజుకు కొంత పొంతలు తొక్కుతుందని, కొత్త టెక్నాలజీలు ఆవిష్కరిస్తుండటంతో విద్యార్థులు కొత్త టెక్నాలజీలలో తీరిటికల్ గా, ప్రాక్టికల్ గా అవగాహన పెంచుకున్నప్పుడు కొలువులను సాధించవచ్చు అని అన్నారు. కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా విద్యార్థులకు ఆయా రంగాల్లో నిష్టాతులైన వారితో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు డాన్ బోస్ కంపెనీకి సెలెక్ట్ అయిన విద్యార్థులకు అభినందన కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి డిప్లమా ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్ వివద విభాగాల అధిపతులు డాక్టర్ హరిప్రసాద్,డాక్టర్ చిరంజీవి, శ్రీ కుమార్, ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# పొదెం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలి


ప్రజాకలం ప్రతినిధి కొత్తగూడెం మర్చి 04:

భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్, భద్రాచలం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యెడారి ప్రదీప్ అధిష్టానాన్ని కోరారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు పార్టీకి వీర విధేయుడైన వీరయ్య ములుగు ఎమ్మెల్యేగా గెలిచి, సీతక్క కోసం సిట్టింగ్ స్థానాన్ని వదిలి భద్రాచలం నుంచి పోటీచేసి కేవలం 14రోజుల్లోనే అందరి మద్దతు కూడకట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచిన పొదెం వీరయ్య మొదటి నుంచి కాంగ్రెస్ వాది. ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదన్నారు కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు ఎదురైనా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీని వీడకుండా కరుడగట్టిన కాంగ్రెస్ వాదిగా ప్రజల కోసం, కార్యకర్తల కోసం పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన గిరిజన ఆదివాసీ ముద్దుబిడ్డ పొదెం వీరయ్య కు ఎమ్మెల్యే కోటాలోఎమ్మెల్సీ పదవి ఇచ్చి గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని యువజన కాంగ్రెస్ తరపున ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. మాజీ డీసీసీ అధ్యక్షుడు వనమా



వెంకటేశ్వరరావు తీరుతో పార్టీ చిన్నాభిన్నం అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులను ఏకతాటిపై నిలిపిన పొదెం వీరయ్య మిత్రపక్షమైన సిపిఐ వల్లే ఓటమి పాలైన విషయం అందరికి తెలుసునని, ఎవరెన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి ఇకనైన ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి క్యాబినెట్ లో గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బర్గాడి సన్నీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ చుండ్రాల సుధీర్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ భద్రాచల అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు ఎడారి ప్రదీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ స్కూల్, పీ.హెచ్.సీలను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 04: మెండోరా మండలం పోచంపాడ్ లోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా సాంఘిక సంక్షేమ పాఠశాలలో కిచెన్ కం డైనింగ్ హాల్, స్టోర్ రూం డార్మెటరీలను సందర్శించి బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులు, వంట నూనె, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. సరుకుల స్టాక్ రిజిష్టర్ తనిఖీ చేశారు. చుట్టూరా ప్రహరీ గోడతో కూడిన సువిశాలమైన పాఠశాల ఆవరణను గమనించిన కలెక్టర్, ప్లే గ్రౌండ్ గురించి ఆరా తీశారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన ల్యాబ్ గదుల నిర్మాణాలను పూర్తి చేయించేందుకు తక్షణమే ప్రతిపాదనలు పంపాలని నిర్వాహకులను ఆదేశించారు. కిచెన్ లో నిరుపయోగంగా ఉన్న స్టీమ్ యూనిట్ ను వినియోగంలోకి తేవాలని, 500 పైచిలుకు మంది విద్యార్థినులు కొనసాగుతున్నందున అన్నం, ఇతర ఆహార పదార్థాలు శుచి, శుభ్రతతో చక్కగా వండడానికి ఇది ఉపకరిస్తుందని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ పోచంపాడ్ ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును గమనించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు.

వివిధ వార్డులను సందర్శించి రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను గమనించారు. బ్లడ్ శాంపిల్స్ సేకరిస్తూ, మధుమేహం, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ, వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారు లకు సూచించారు. కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల ఇంచార్జ్ జోనల్ ఆఫీసర్ పూర్ణచందర్, స్కూల్ ప్రిన్సిపాల్ గోదావరి, పీ.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేశ్ తదతరులు ఉన్నారు.




## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 04:

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూరచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. మొత్తం 278 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్ష రాయనున్నారు. పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగునుంది. విద్యా ర్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.


## ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యర్థి శ్రీ పేరా బత్తుల రాజశేఖరం విజయం పై హర్షం వ్యక్తం చేసిన ఎటపాక మండలం నాయకులు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక మర్చి 03:

ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీ పేరా బత్తుల రాజశేఖరం ఘన విజయం సాధించినందుకు శ్రీ పేరా బత్తుల రాజశేఖరంకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ఎటపాక మండలం కూటమి నాయకులు. ముందుగా మన కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో ,మన అభ్యర్థిని నమ్మి పట్టభద్రులు అందరూ ఎక్కువ సంఖ్యలో ఓటువేసి గెలిపించినందుకు ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రత్యేకమైన ధన్యవాదములనీ, ప్రజల్లో విశ్వాసం కోల్పోయి,ఉనికి కోసం పోరాడుతున్న పార్టీలకు ఈ మా విజయం వారికి చెంప పెట్టులాంటిదన్నారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని గుండాల టీడీపీ,జనసేన,బిజెపి అందరం ఒకరికొకరు అభినందనలు తెలుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల టీడీపీ పార్టీ అధ్యక్షులు శ్రీ పేరాల వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు శ్రీ సాయిలి బాబు , విద్యా కమిటీ ఛైర్మన్ శ్రీ ధనిశెట్టి సత్యనారాయణ , పార్టీ సీనియర్ నాయకులు ములకల లక్ష్మణ రావు ,నడిపింటి వెంకన్న , ములకల రత్తయ్య,ములకల సత్యనారాయణ(సత్తి),పూర్ణ,సాయిలి నరేష్,మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు తో దార శ్రీనివాస్/ వార్డు ఆఫీసర్ మృతి



పాలేరు మార్చి 04(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని మంగళవారం జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన దార శ్రీనివాస్ మంగళవారం గుండెపోటుతో మరణించారు. జక్కేపల్లి గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేసిన దార శ్రీనివాస్ ఉద్యోగిన్నతి ద్వారా బదిలీపై వెళ్లి ఇల్లందు మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.ఉదయం అకస్మాత్తుగా ఛాతినొప్పికి గురైన శ్రీనివాస్ ను కుటుంబ సభ్యులు గమనించి ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు.మృతునికి భార్య,కుమారుడు,కూతురు ఉన్నారు.అందరితో కలివిడిగా ఉండే శ్రీనివాస్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

## విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలి



హనుమకొండ మార్చి 4 ప్రజా కలం ప్రతినిధి విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలని ఎంఈఓ రాజిరెడ్డి అన్నారు.మంగళవారం భీమారం,చింతగట్టు ఎస్ పి ఆర్ గార్డెన్ లో ఆదిత్య డీజీ స్కూల్ లో ఫేర్వెల్ పార్టీ వేడుకలు పాఠశాల చైర్మన్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎంఈఓ ఎర్ర రాజి రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని అన్నారు.కరస్పాండెంట్ కట్కూరి రాజిరెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు సాంస్కృతిక, శాస్త్రీయ,క్రీడ రంగాలపై విద్యార్థులకు అవగాహన కలిగేలా ఉండాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో లక్ష్మ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్ కిరణ్,ఉపాధ్యాయురాలు సంధ్య జ్యోతి,రమ్య,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)మార్చ్ 04:

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ కొనసాగిన మరమ్మతు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్‌ను ఆదేశించారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా గోడౌన్ లోనే పూర్తి స్థాయిలో సదుపాయాలు కలిగి ఉన్న గదుల్లో భద్రపర్చాలని, చెదలు నివారణ కోసం అవసరమైన చోట పెస్ట్ కంట్రోల్ చేయించాలని అధికారులను ఆదేశించారు. పనులను పక్కాగా జరిపించాలన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, విజేందర్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

## తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:

**+91 955535 39999**

## ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

## టీచర్స్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య విజయంతో బిజెపి సంబరాలు...

ఎల్లారెడ్డి మార్చి 04 ప్రజా కలం ప్రతినిధి : ఇటీవల జరిగిన ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్య విజయం సాధించడంతో మంగళవారం స్థానిక బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ లో బిజెపి నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని



తిన్నారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో ఎటు చూసినా బిజెపి మోడీ హవా కొనసాగుతుందని వారు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, అధికార కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజేష్, మండలాధ్యక్షుడు నర్సింలు, బిజెపి రాష్ట్ర నాయకులు దేవేందర్, మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు నక్క గంగాధర్, మాజీ పట్టణ అధ్యక్షుడు సతీష్, ఆయా మోర్చాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలి

**- సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి హాజరు కావాలి**

**- విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలి**

**- ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన**

**- చౌదర్ గూడ మాజీ వార్డ్ సభ్యుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్**

శంషాబాద్, మర్చి 04,(ప్రజా కలం)



ఇంటర్ విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని చౌదర్ గూడ మాజీ వార్డ్ సభ్యుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం నుండి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా ఇంటర్ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అలాగే పరీక్ష రాయడానికి పరీక్ష కేంద్రానికి గంట అరగంట ముందు వచ్చి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన కోరారు. సంవత్సరం పాటు ఎంతో కష్టపడి చదివి పరీక్ష రాడానికి వస్తారు కావున ఎలాంటి ఆలోచనలు, భయాందోళన లేకుండా పరీక్ష రాసి విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. విద్యార్థులు కాస్త లేట్ వచ్చిన పోలీసులు అధికారులు విద్యార్థులను లోపలికి అనుమతించి పరీక్ష రాసే విధంగా చూడాలని ఆయన కోరారు. రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్ పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్

### నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్



శంషాబాద్, మర్చి 04,(ప్రజా కలం) ప్రారంభ మయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాసి బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని పరీక్షలు వ్రాసే విద్యార్థులు తల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత రావాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే తల్లిదండ్రులు సంతోషిస్తారని అన్నారు.


## తాళం వేసిన ఇంట్లో చోరీ

**- లక్ష నగదు,తులం బంగారం, 40 తులాల వెండి అపహరణ**

వలిగొండ మార్చి 4 ప్రజాకలం: తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని అగంతకులు నగదు,బంగారం, వెండి ఆభరణాలను చోరి పాల్పడిన ఘటన మండలంలోని నాగారం గ్రామంలో మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఇంటి యజమాని మైసోళ్ల సత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం బంధువులల్లో ఒకరు అనారోగ్యంతో భాదపడుతున్న అతన్ని పరామర్శించడానికి ఆదివారం ఇంటికి తాళాలు వెళ్లామని,మంగళవారం గ్రామస్తులు మీ ఇంటి దర్వాజలు తీసి ఉన్నాయని, కోతులు వెళ్లి వంటసామాండ్లు బయటకు తెచ్చి పడేస్తున్నాయని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిరని, సమాచారం తెలుసుకొని వెంటనే బయలు దేరి ఇంటికి వచ్చి పరిశీలించగా దర్వాజలు తీసి ఉండడంతోపాటు ఇంట్లోని వస్తువులన్ని చిందరవందరగా పడివుండి బీరువాలు తీసి ఉన్నాయని,ఇంట్లో దాచిన 1 లక్ష రూపాయల నగదు,తులం బంగారం,40 తులాల వెండి కనిపించక పోవడంతో చోరికి గుర్రైనట్లు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చామని,సమాచారం అందుకున్న పోలీసులు ఘటన ప్రదేశానికి చేరుకొని విచారణ చేసి గుర్తు తెలియని అగంతకులు చోరికి పాల్పడట్లుగా గుర్తించి క్లూస్ టీంకి సమాచారం ఇచ్చిరు. క్లూస్ టీం బృందం సభ్యులు వేలి ముద్రలను సేకరించి విచారణ చేస్తున్నట్లుగా క్లూస్ టీం సభ్యులు తెలిపారు.ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా బాధితుడు తెలిపారు.

## భార్య వివాహేతర సంబంధానికి బలైన భర్త

**- చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య**



ఎల్లారెడ్డి మార్చ్ 04 ప్రజా కలం ప్రతినిధి : తన భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందన్న మనస్థాపంతో ఓ భర్త చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మ్యాటర్ సతీష్ (42) కు గత 17 ఏళ్ల క్రితం గౌరారం గ్రామానికి చెందిన అనితతో పెళ్లయింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సతీష్ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సతీష్ కు ఇటీవలే ఎల్లారెడ్డి పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రావడంతో మార్చి 1వ తేదీన గృహ ప్రవేశం చేసుకొని భార్యా పిల్లలతో అక్కడే నివాసం ఉంటున్నాడు. అయితే సతీష్ భార్య వేరే వ్యక్తి తో అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో ఈనెల మూడవ తేదీ రాత్రి భార్యాభర్తల మధ్య మళ్లీ గొడవ జరిగింది. దీంతో తీవ్ర మనస్థాపాన్ని గురైన భర్త ఇంటి సమీపంలో ఉన్న కోళ్ల ఫారం వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం సతీష్ మృతదేహాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తల్లి మ్యాతరి పద్మ తన కుమారుడి మరణం పై అనుమానాలు ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మీనాక్షి మార్క్ పాలిటిక్స్



హైదరాబాద్ : అవును.. తెలంగాణ కాంగ్రెస్ లో క్రమశిక్షణ అవసరం. అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉన్న పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు నేతలు గాడి తప్పుతూనే ఉంటారు. పార్టీ లైన్ ను ధిక్కరించడం కేవలం పదవుల కోసమో.. లేక తమ ఇమేజ్ బిల్డప్ చేసుకోవడానికి కొందరు నేతలు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుంటారు.

ఒకరికి ఒక పదవి సరిపోదు. దానికి మించి కావాలి. ఇంట్లో ఒక పదవి వచ్చినా మరొక పదవి కోసం మాటలు పెదవులు దాటుతుంటాయి. ప్రాంతీయ పార్టీల్లో అది సాధ్యం కాదు. పార్టీ అధినేతలు శాసించిన మేరకే జరుగుతుంది. జాతీయపార్టీ అయిన బీజేపీలోనూ ఇలాంటి అవలక్షణాలు మనకు కనపనడవు. కేవలం కాంగ్రెస్ లోనే కనపడతాయి. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సీనియర్ నేతలను పదవులకు దూరం పెట్టినా, మొన్నటి ఎన్నికల్లో టికెట్లు ఇవ్వకపోయినా కిక్కురు మనలేదు. అంతెందుకు పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఆ పార్టీ అధినేత కేసీఆర్ కనుసన్నల్లోనే నడిచింది. ఆయనను కలవాలన్నా మంత్రులకే సాధ్యం కాదు. ఆయనకు నచ్చి ఇచ్చిన వారికే టిక్కెట్లు.. మెచ్చిన వారికే పదవులు. ఇలా ఉంటది రీజనల్ పార్టీలతోని. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం అందుకు భిన్నమైనది. ఎవరు ఎప్పుడు ఏం మాట్లాడతారో కూడా తెలియదు. బహిరంగ ప్రదేశాల్లో వారి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాంగ్రెస్ లో ఒక ఫ్యాషన్ గా మారిపోయింది. అధిష్టానం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టారాజ్యమై పోయింది.ఇక రోజులు మారాయి. రాహుల్ గాంధీ కాలం వచ్చేసింది. పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడిన వారిని ఉపేక్షించేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ పార్టీ నేతలకు పంపారు. తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ ఇందుకు ఉదాహరణ. కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన తీన్మార్ మల్లన్న తర్వాత పార్టీని ఇబ్బందులు పెట్టేలా వ్యవహరించారు.

పార్టీని ఇరకాటంలో పెట్టేలా కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి నుంచి ఎవరినీ వదలకుండా దుమ్ము దులిపేశాడు. కానీ బీసీ నేత అని కాంగ్రెస్ హైకమాండ్ స్పేర్ చేయలేదు. పార్టీ బలోపేతంగా ఉండాలంటే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తూ సస్పెన్షన్ వేటు వేసింది. ఏ సామాజిక వర్గానికి చెందిన నేతకైనా మొత్తం ఆ సమాజికవర్గం వెనక రాదు. అలాగే గంపగుత్తగా ఓట్లు వెళ్లిపోవు. ప్రభుత్వ నిర్ణయాలను అనుసరించే ఏ సామాజికవర్గమైనా ఆలోచించి ఓట్లు వేస్తుంది. అది తెలియకుండా నేతలు వ్యవహరిస్తే చర్యలు ఇలాగే ఉంటాయని హస్తం పార్టీ చెప్పకనే చెప్పినట్లయింది.

## మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న - బండారు శ్రీకాంత్ రావు



గజ్వేల్:04 మార్చి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ గాంధీ భవన్‌లో జరిగిన మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించగా, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, మంత్రులు దామోదర్ రాజనరసింహ, కొండ సురేఖ, మైనంపల్లి హన్మంత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, వారి శ్రమ వల్లనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్ద ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. కార్యకర్తలను గౌరవించడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని, వారు చేసే కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

## రెండో వార్డులోని సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం...

ఎల్లారెడ్డి మార్చ్ 04 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని రెండవ వార్డ్ పరిధిలోని బీసీ కాలనీ లో నెలకొన్న పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని,



రాబోయే వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ మహేష్ కు కాలనీవాసులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ త్వరలోనే పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తామని, అలాగే తాగునీటి ఎద్దడి తలెత్త కుండా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వినోద్ కుమార్, కాలనీ వాసులు మహేష్, లింబ్యానాయక్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## మైలార్దేవ్పల్లిలో రెచ్చిపోయిన దొంగలు

### ఎటిఎం కు నిప్పు పెట్టిన దొంగలు

### మంటల్లో మిషన్ 7 లక్షల కరెన్సీ నోట్లు కాలి బూడిద

### మైలార్ దేవ్ పల్లి మధుబన్ వద్ద చోటుచేసుకున్న ఘటన

**రాజేంద్రనగర్, మార్చ్ 04 (ప్రజా కలం ప్రతినిధి)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లిలో దొంగలు రెచ్చి పోయారు.




మధుబన్ కాలనీ వద్ద ఎస్బిఐ ఎటిఎం లోకి చొరబడ్డ ముఠా సభ్యులు తెరవడానికి తీవ్ర ప్రయత్నం చేశారు.ఎంతకీ తెరుచు కోకపోవడంతో పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు.మంటల్లో మిషన్ ,7 లక్షల కరెన్సీ నోట్లు కాలి బూడిద అయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు.వరుసగా జరుగుతున్న ఏటీఎం దొంగతనాలతో ప్రజల ఆందోళన చెందుతున్నారు పోలీసులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దుండగులను పట్టుకోవడానికి ఎస్వోటీ పోలీసులు రంగాల్లోకి దిగారు. ఇటీవల రావిరాల గ్రామంలో ఎస్బిఐ ఎటిఎం చోరీ జరిగిన ఘటన మరవక ముందే మళ్లీ మైలార్దేవ్పల్లిలో ఘటన జరగడం అందరిని కలవరం పెడుతుంది పోలీసులకు సవాలుగా మారిన ఏటీఎం దొంగతనాలు

## అట్రాసిటీ కేసు నమోదు చేయాలని స్టేషన్ ముట్టడించిన బడాభీంగల్ దళితులు.

**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 04:**

భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామానికి చెందిన 500 మంది దళితులు భీంగల్ పోలీస్ స్టేషన్ ముట్టడించారు. గత రెండు వారాల క్రితం దళితులు ఫిర్యాదు చేసిన అట్రాసిటీ కేసును త్వరగా రిజిస్టర్ చేయాలని దళితులు పట్టుపట్టారు. ఆర్మూర్ ఏసిపి కార్యాలయంలో ఫిబ్రవరి 23వ తేదీ నాడు దరఖాస్తు చేసినా కేసు ముందుకు సాగడం లేదని దళితులు తీవ్ర మనోవేదనకు గురై మంగళవారం నాడు భీంగల్ పోలీస్ స్టేషన్ ముట్టడించి, పోలీస్ స్టేషన్లో బైఠాయించారు. ఎస్సై మహేష్ దళితులతో మాట్లాడి, ఏసీబీ ని కలవండి, నేను ఏసీబీ చెబితే కేసు రిజిస్టర్ చేస్తా అని దాటవేత సమాధానాలు చెప్పడంతో, కొంచెం ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దానికి దళిత నాయకులు మాట్లాడుతూ, మేము ఫిబ్రవరి 23 నాడే ఏసీపిని కలిసి ఎసిపికి ఒక దరఖాస్తు పత్రాన్ని అందించి వచ్చామని, ఎస్ఐ గారికి కాపీ ఇవ్వండి కేసు రిజిస్టర్ చేయమని చెప్తానని పంపించిన ఏసిపి దగ్గరకే తిరిగి వెళ్ళమని ఎస్ఐ చెప్పడంతో కోపోద్రికులైన దళితులు ఎఫ్ఐఆర్ కాఫీ ఇచ్చేవరకు ఇక్కడి నుండి కదిలేది లేదని దళితులు భీష్మించుకు కూర్చుండడంతో, విషయం తెలుసుకున్న ఆర్మూర్ ఏసీపి, ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డిని, ఎస్సై నరేష్ లను భీంగల్ పంపించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడిన పోలీసు అధికారులు బుధవారం నాడు ఎఫ్ఐఆర్ కాఫీ ఇప్పిస్తామని హామీ ఇచ్చినట్లు దళితులు తెలిపారు. బుధవారం నాడు ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకపోతే గురువారం నాడు నిజామాబాద్ సీపీ కార్యాలయం ముట్టడి చేస్తామని దళిత నాయకులు అంటున్నారు. పోలీసు అధికారులు మాట ఇచ్చిన ప్రకారం ఎఫ్ఐఆర్ కాపీ ఇస్తారా? దళితులు సిపి కార్యాలయం ముట్టడి చేస్తారా? అనేది వేచి చూడాలి మరి.





## బడంగ్‌పేట్ లో అన్ని చౌరస్తాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

### బడంగ్ పేట మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించిన రాళ్లగూడం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి

**బాలాపూర్, మార్చ్ 04 (ప్రజా కలం ప్రతినిధి)**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని చౌరస్తాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బడంగ్ పేట మున్సిపల్ కమిషనర్ కి రాళ్లగూడం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి అందజేశారు.




ఎండల వేడి నేపథ్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ప్రయాణీకులకు తాగునీటి అవసరం ఎంతో ఉంది. ముఖ్యంగా, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రధాన చౌరస్తాల్లో తాగునీటి సౌకర్యం అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ఉచిత తాగునీటి సరఫరా అందించవలసిందిగా కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు చిత్రం శ్రీనివాస్, మహిళా మూర్చ నాయకురాలు నివేదిత, అగ్రిసెట్టి సైదులు, ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన టియూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి

**మహేశ్వరం, మార్చ్ 04 (ప్రజా కలం ప్రతినిధి)**

రంగారెడ్డి జిల్లాలో మున్సిపాలిటీలలో తెలంగాణ పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా జిఓ 51, అమృత్ పథకాల క్రింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై టియూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.తెలంగాణ



పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని వారి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి మరియు జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.జి ఓ 51, అమృత్ పథకాల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రానున్న రోజులలో ప్రత్యక్షంగా ఫీల్డ్ విజిట్ నిర్వహించి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక మున్సిపాలిటీలలో సంబంధిత ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్లు విశ్వనాథ్ రాజు, చిన్నారావు, వెంకటేశ్వర్లు, జ్యోతిర్మయి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విజయభాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ మహబూబ్ నగర్ సందీప్, రమణ మూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా త్రిశక్తి దేవాలయ ప్రతిష్ట మహెూత్సవాలు

గజ్వేల్:04 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రజ్ఞాపూర్ లో త్రిశక్తి దేవాలయం, శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ లో త్రిశక్తి ఆలయం ప్రతిష్ట మహెూత్సవం కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ముక్తిని పొందగలరని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కదుల్లా దేవేందర్, కోశాధికారి శ్రీరామ్ కృష్ణ , ప్రధాన కార్యదర్శి కదుల్లా ఎల్లేషం, సంయుక్త కార్యదర్శి ఎల్లా శ్రీనివాస్, కార్యదర్శి బెదర మైన మల్లేశం, మాజీ ఎంపీటీసీ పుదారి రాజలింగం ముదిరాజ్, ఎల్లా మల్లేశం, కాటు కళ్యాణ్, కాటు చిన్న రాజు, కాటు ప్రవీణ్, కదుల్లా నరేష్, పుదరి ప్రవీణ్, కదుల్లా అశోక్ గడ్డం విష్ణు, కాదుల్లా భిక్షపతి, రొట్టెల రవీందర్, ప్రేజ్ఞాపూర్ తిమ్మక్ పల్లి ముదిరాజ్ సంఘ కార్య వర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు ఉండాలి - నూకల పద్మారెడ్డి

**నాగోల్, మార్చి 4 (ప్రజా కలం ప్రతినిధి)**




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నాగోల్‌లోని వీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు మహిళా నాయకులు, సంఘ సభ్యులు, ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మేడ్చల్ మహిళా రెడ్డి సంఘం మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలిగా దాసరి శ్రీలత రెడ్డి నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు నూకల పద్మా రెడ్డికి, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సాధికారత కోసం అసోసియేషన్ చేస్తున్న కృషిని కొనియాడారు. తన పదవిని నిబద్ధతతో నిర్వహిస్తూ, ముఖ్యంగా పేద మరియు అవసరమైన రెడ్డి మహిళలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత, విద్య, ఉపాధి అవకాశాలపై అనేక అంశాలను చర్చించారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని, ఒకరికి ఒకరు అండగా నిలవాలని స్పష్టం చేశారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజయ రెడ్డి, రజిత రెడ్డి, తరుణ రెడ్డి, స్వప్న రెడ్డి, పద్మా రెడ్డి, సుజాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారు

### - అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతున్నారు. - రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు






**ఎల్బీ నగర్, మార్చి 4 (ప్రజా కలం ప్రతినిధి)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నాగోల్ లోని పిబిఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల రాచకొండ పోలీసు మహిళా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమీషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ.. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. తమ జీవితంలో ఎన్నోరకాల వివక్షలను ఎదుర్కొంటూ, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. మన దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం మన భారత ఉపఖండంలో ఉన్న గొప్ప విషయం అని, మన దేశంలోనే కాక పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ లో కూడా స్త్రీలు అధ్యక్ష, ప్రధాని పదవులు నిర్వహించే స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, రాచకొండ పోలీసు కమిషనరేట్ లో పలు విభాగాల్లో వందల మంది మహిళలు సమర్థవంతంగా పని చేయడం పట్ల కమీషనర్ హర్షం వ్యక్తం చేశారు. రిసెప్షన్ వంటి క్లరికల్ బాధ్యతలు మాత్రమే కాక ఎస్ఓటీ, ట్రాఫిక్, క్రైమ్ వంటి విభాగాల్లో కూడా క్లిష్టమైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు.

మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజీగిరి పద్మజ ఐపీఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డిసిపి ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డిసిపి ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రిలతో పాటు పలువురు రాచకొండ కమిషనరేట్ మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదు

### - ప్రతిభను వెలికి తీసేది సైన్స్ ఫెయిర్ - ప్రిన్సిపాల్ సూరం రాం రెడ్డి

నాగోల్, మార్చి 4(ప్రజా కలం )




ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని అది ప్రతి వ్యక్తిలో ఉంటుందని దాన్ని వెలికి తీయడమే పాఠశాలల కర్తవ్యం అని దానికి వేదిక సైన్స్ ఫెయిర్ అని హరిహర గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ సూరం రామ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ చివరి రోజు జరిగిన వేడుకలలో వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి ప్రతిభ ఉంటుందని దానిని వెలికితీయడానికి పాఠశాలలో ఉపాధ్యాయులు కృషి చేయాలని అదేవిధంగా విద్యార్థులు కూడా ఇలాంటి వైజ్ఞానిక మేళలో పాల్గొని వారి ప్రతిభ నిరూపించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని ఇలాంటి సైన్స్ ఫేర్ ను వేదికగా చేసుకొని వారిలోని ప్రతిభను వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సూరం మమతా రెడ్డి మాట్లాడుతూ...

పాఠశాలలో ఉపాధ్యాయుల బాధ్యత ఎంత ఉంటుందో ఇంటి వద్ద తల్లిదండ్రుల బాధ్యత కూడా విద్యార్థుల పట్ల చూపాలని వారిని క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపాలని అన్నారు. అలా చేస్తేనే విద్యార్థులలో క్రమశిక్షణ వరువడి వారిలో ప్రతిభ వెలికి తీయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి కవిత ఉపాధ్యాయులు ఎల్బీ రావు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఎగ్జిబిట్స్ కి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

శామీర్ పేట / మార్చి 4 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల



కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరపున గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా అలాగే శామీర్ పేట గ్రామానికి చెందిన శావర్తి గణేష్ వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం అందజేశారు. శామీర్ పేట గ్రామానికి చెందిన బండి బాలరాజు గౌడ్– మహేశ్వరి దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.




## సఖి కేంద్రంలో సమస్యల పరిష్కారానికి మార్గం ఉంది

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

సూరారం రాజీవ్ గాంధీ నగర్ లో సఖి కేంద్రం ఏర్పాటు చేశారు. మహిళల తరుపున అంగన్వాడీ సెంటర్ లో రాజీవ్ గాంధీ నగర్ మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సఖి టీం సభ్యులు సఖి సర్వీసెస్ గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలకు ఎదురయ్యే శారీరక వేధింపులు, వరకట్న వేధింపులు, డొమెస్టిక్ వెలివేషన్ వివిరిస్తూ, ఈ సమస్యలు ఉంటే మహిళలకు హెల్ప్ లైన్ 181 ని సంప్రదించాలని తెలిపారు. సఖి లో మహిళలకు న్యాయ సహాయం, మెడికల్ అండ్ షెల్టర్, కౌన్సిలింగ్ సహాయం అందుతుందని తెలిపారు. సఖి కరపత్రాలను డిస్ట్రిబ్యూషన్ చేసి, సఖి ఆఫీస్ లో సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో సఖి ఇంచార్జి వెంకటలక్ష్మి, కేసు వర్కర్ లావణ్య, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, 25 మంది మహిళలు పాల్గొన్నారు.

### శుభలేఖలు పంచేందుకు వెళ్తూ

# అనంత లోకాలకు

### - బైక్ ను ఢీకొన్న టిప్పర్,వ్యక్తి అక్కడిక్కడే మృతి



వలిగొండ మార్చి 4 ప్రజాకలం:

కొడుకు పెళ్లి శుభలేఖలు బంధువులకు పంచేందుకు వెళ్లే క్రమంలో తండ్రి మృత్యువాత పడిన సంఘటన మంగళవారం నాగారం గ్రామ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన బోగారం వెంకయ్య(60) తన తమ్ముని కుమారుడైన బోగారం రాందాసుతో కలిసి శుభలేఖలు పంచేదుకు వెళ్తున్న క్రమంలో నాగారం దుర్గమ్మ ఆలయం వద్ద గొల్లపల్లి గ్రామానికి చెందిన పల్లపు శ్రీశైలం అతి జాగ్రత్తగా టిప్పర్ వాహనాన్ని నడుపుతూ బైక్ ను ఢీకొట్టడంతో తలపై నుంచి వాహనం వెళ్లడంతో వెంకయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.సంఘటన స్థలానికి చేరుకున్నా పోలీసులు డ్రైవర్ శ్రీశైలం ను పట్టుకొని టిప్పర్ వాహనాన్ని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు..


# వటపత్రశాయిగా యాదగిరీశుడు

### నాలుగో రోజు కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు
### ఉదయం వటపత్రశా యిగా, రాత్రి హంస వాహన సేవలో
### లక్ష్మీ నరసింహ స్వామి మహాద్భుత దర్శనభాగ్యం



యాదగిరిగుట్ట, మార్చి4 ( ప్రజా కలం ప్రతినిధి )

ఉదయం వటపత్రశా యిగా, రాత్రి హంస వాహన సేవలో లక్ష్మీ నరసింహ స్వామి మహాద్భుత దర్శనభాగ్యం భక్తులకు కలిగింది. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు నాలుగు రోజులుగా ఏకకుండాత్మక, నావాహ్నిక, పాంచరాత్రాగమ శాస్త్ర రీతిలో జరుగుతున్నాయి. ప్రధా నాలయంలో మంగళవారం వేకువజామున ద్వారతోరణ పూజ, ధ్వజ కుంభారాధన, అగ్ని ఆరాధన, మూల మంత్ర, పంచసూక్త హవనం తదితర పూజలను ఆలయ ప్రధానార్చకులు, యాజ్ఞికులు, రుత్వికులు, పారాయణం దారులు నిర్వహించారు. అనంతరం ఉదయం 8.00 గంటలకు స్వామివారిని వంటపత్ర శాయి అలంకారంలో ప్రత్యేక పల్లకిపై అధిష్టించారు. రుత్వికులు, వేదపండితులు స్వామివారి అలంకార సేవ ముందు దివ్య ప్రబంధ వేద పారాయణాలు, మూల మంత్ర జప పఠనాలు గావించారు. అనంతరం డోలు సన్నాయి, మేళాలతో స్వామివారిని ప్రధానాల మాఢ వీధుల్లో ఊరేగించారు. స్వామి వారిని తూర్పు మాఢవీధుల్లో ప్రత్యేక వేంచేపు మండ పంలో ఆస్థానం చేసి ప్రధానార్చకులు వటపత్రశాయి విశిష్టతను భక్తుల వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఈఓ భాస్కరరావు, డీఈఓ దొర్భల భాస్కర్ శర్మ, ప్రధానర్చకులు నల్లన్ తీఘల్ లక్ష్మీనరసింహ చార్యులు, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుల సంబరాలు



అడ్డగూడూరు మార్చి 4 (ప్రజా కలం ప్రతినిధి)

ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్, మెదక్,అదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపాస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపు సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు మాట్లాడుతూ.. విద్యావంతులు ఉపాధ్యాయులు విద్యార్థులు భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించి తెలంగాణలో మార్పు కావాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య ను గెలిపించడం జరిగిందన్నారు.బిజెపి అభ్యర్థులకు ఓటు వేసిన ఉపాధ్యాయుల సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన ప్రజా సమస్యల అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పోరాటం చేస్తుంద న్నారు.గెలుపు ఓటమిలు సంబంధం లేకుండా ప్రజలలో ఉండే పార్టీ బిజెపి పార్టీయే అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలిచే విధంగా పని చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు కొత్తూరు నవీన్ కుమార్, లింగాల నరసింహ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మరాటి కుమారస్వామి,జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు మేకల ఇమ్మానియేల్, మండల కార్యదర్శి దేశ బోయిన నాగరాజు, బూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి, వెల్దేవి బూత్ అధ్యక్షులు నిమ్మల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రజా భవన్ వద్ద రాష్ట్ర సర్పంచుల నిరసన





భూదాన్ పోచంపల్లి మార్చ్ 04, (ప్రజా కలం ప్రతినిధి)

సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాద య్యగౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్పంచులు ప్రజా భవన్ ముందు మంగళవారం రోజు నిరసన మరియు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమము చేపట్టడం జరిగిందీ ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర ఇంచార్జ్ గాందే యవాది ఓ మీనాక్షమ్మ మా సర్పంచ్ల గోడు వినిపించు కోండి ప్రభుత్వం ద్వారా మాకు రావలసిన పెండింగ్ బిల్లులు ఇప్పించండి గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు వడ్డీలకు డబ్బులు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేసినం అప్పు ఇచ్చిన వారితో వేధింపులకు గురై కొంతమంది సూసైడ్ చేసుకున్నారు కొంత మంది చచ్చే కాలం ఉంది రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ లు అయోమయానికి గురవుతూ చాలా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో చిన్నాభిన్న మైనాయి నేటి వరకు సర్పంచ్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి ఇది ప్రభుత్వ హత్యలుగా గుర్తించాలని కోరుతున్నాము.మా పదవి కాలం పూర్తయి సంవత్సరం దాటిన బాపట్ల నిర్లక్ష్యం జరుగు తుంది ఎంపీడీవో మొదలుకొని గవర్నర్ వరకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అదేవి ధంగా ఎమ్మెల్యే లు మంత్రులు ముఖ్యమంత్రి వరకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది శాంతియుత మార్గంలో అనేక రూపాలలో నిర సన కార్యక్రమాలు చేపట్టిన అయినా ప్రభుత్వం మా పట్ల జాలి దయ చూపడం లేదు మీరైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రితో మాట్లాడి మా బాధను ఆలకించి మాకు రావలసిన పెండింగ్ బిల్లులు ఇప్పించి సర్పంచుల ఆత్మ హత్యల నుండి కాపాడాలని మీకు ప్రాధేయ పడుతున్నాము ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కేశబోయిన మల్లయ్య, మేడబోయిన గణేష్, జేఏసీ నాయకులు పక్కిర బీరప్ప, నిర్మల్ జిల్లా అధ్యక్షులు వినోద్, అంజయ్య గౌడ్,, బొట్ల రవీందర్ మన్నె పద్మా రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కనే బావి మరోపక్క గోయి
# ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

### మరమ్మతులను వెంటనే చేపట్టాలి : సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్



భూదాన్ పోచంపల్లి మార్చ్ 04, (ప్రజా కలం ప్రతినిధి)

పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రం నుండి నారాయణగిరి గ్రామ చివరన చాలా ప్రమాదకరమైనటువంటి ఒకవైపు బావి మరోవైపు గోయి వాహనం చేయి జారితే ప్రాణాలు గాలిలో ఉంటాయి అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ అన్నారు. మంగళవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో రోడ్డును సందర్శించి వారు మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో గల నారాయణగిరి వెళ్లాలంటే గ్రామస్తులు ప్రాణాలను హరి చేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు సంవత్సరాలు గడుస్తున్న ఆ రోడ్డు మరమ్మత్తులు చేసే విషయంలో గతంలో ఉన్న ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంగానే సంబంధిత అధికారుల నిర్రక్షంగాని ఎక్కువగా ఉందని దానివల్ల రోడ్డు మరమ్మత్తులు చేయక గాలికి వదిలేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని నారాయణ గిరి గ్రామానికి వెళ్లాలంటే కేవలం 3 నుంచి 4 ఫీట్ల మధ్యలో రోడ్డు మాత్రమే ఉందని ఒకవైపు భావి మరోవైపు గోయి ఉండడంతో బండి చేజారితే ప్రాణాలు పోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే సంబంధిత అధికారులు స్పందించాలి స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారి డిమాండ్ చేశారు రోడ్డు మరమ్మత్తులను త్వరగా చేపట్టకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు అదేవిధంగా మున్సిపల్ కేంద్రంలోని రేవనపల్లి గల ఎస్సీ కాలనీలో నీళ్లు సరిగా రాక అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే అక్కడ నీళ్లు వచ్చేందుకు మరమ్మతులు చేపట్టాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది సమస్యపై స్పందిస్తూ వెంటనే మరమ్మత్తులు చేయిస్తానని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, నాయకులు సామ సత్తిరెడ్డి, అనిల్, రెడ్డి ఎలగందుల రాజయ్య దుబ్బాక రాజు, దుబ్బాక మైసయ్య, వంగూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


### భూసార పరీక్షలు చేశాకే పంటలు వేసుకోవాలి : భూసార శాస్త్రవేత్త పుష్పజిత్



శామీర్ పేట / మార్చి 04 ( ప్రజా కలం ప్రతినిధి ) : భూసార పరీక్షలు చేసుకొని పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయి అని భూసార శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్ చెప్పారు. ఇక్రిసాట్ – లారస్ ల్యాబ్ ప్రాజెక్ట్ కింద నిర్వహించిన భూసార సర్టిఫికెట్లను మంగళవారం మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో రైతులకు అందజేశారు. భూసార శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్ మాట్లాడుతూ...... ఇక్రిసాట్ – లారస్ ప్రయోగశాలలు రైతులకు వారి నేల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. రైతులు వారి నేల పరిస్థితులను చేసుకోవడంలో, పంటల ఎంపిక, వ్యవసాయ పద్ధతులపై సమాచారంతో నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడతామని తెలిపారు. రైతులతో ముఖాముఖి నిర్వహించడానికి, వారి అనుమానాలను తీర్చడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇందులో ఉద్దమర్రి గ్రామానికి చెందిన 216 మంది రైతులు, కేశవపూర్ గ్రామానికి చెందిన 120 మంది రైతులకు భూసార పరీక్షల పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, ఇక్రిసాట్ అధికారులు, ఉద్దమర్రి గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి ఆంజనేయులు, ఆదర్శ రైతు మల్లారెడ్డి, ఉద్దమర్రి, కేశవపూర్ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట్ కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



## -ఎంపి ఈటల ను కలిసిన శామీర్ పేట కట్టమైసమ్మ ఆలయ కమిటీ


శామీర్ పేట / మార్చి 04 ( ప్రజా కలం ప్రతినిధి ) :

కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం శామీర్ పేట కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడు మహేందర్ యాదవ్, కమిటీ సభ్యులు శామీర్ పేట సమీపం లోని ఎంపి ఈటల నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శామీర్ పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు మహేందర్ యాదవ్ ఈటల రాజేందర్ కు విన్నవించారు. కట్టమైసమ్మ ఆలయ ప్రగంణంలో సోలార్ విద్యుత్ లైట్ల ఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు ఎంపి ఈటల కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, నాయకులు సుదర్శన్, శివ, ఆర్ వి నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్య తోనే కురుమల బతుకుల్లో వెలుగు - బండారు దత్తాత్రేయ

గజ్వేల్ నియోజకవర్గం:04 మార్చ్ ( ప్రజా కలం ప్రతినిధి )

చదువుతోనే కురుమల జీవితాల్లో వెలుగులు నిండుతాయని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. కురుమ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కొండపోచమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదవాలి ప్రతి ఒక్కరు ఎదగాలని చదివే అందరికీ లక్ష్యంగా మారాలన్నారు. కష్టజీవులుగా ఉన్నా మనము కష్టమైనా చదువును వదలొద్దని అదే మనల్ని సరైన లక్ష్యానికి చేరవేస్తుందన్నారు. అందుకు కొమరవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకున్న ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శాలువాతో సన్మానం అనంతరం కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తన పూర్వికుల నుండి కొండపోచమ్మ అమ్మవారిని ఇంటిదేవునిగా పిలుస్తున్నామని గతంలో తెలంగాణ కొరకు ఇక్కడ మొక్కుకున్న మొక్కులను ఆయన



గుర్తు చేశారు.కొండపోచమ్మ అమ్మవారి వద్ద టీటీడీ బోర్డు ద్వారా ఫంక్షన్ హాలు గెస్ట్ హౌస్ మంజూరు చేపించాలని స్థానిక నేతల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించారు.మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ కురుమలకు కేంద్ర ప్రభుత్వం సహాయంతో గొంగడి పరిశ్రమలు మిషన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉండ పోచమ్మ అమ్మవారి ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు తన ఎంపీ నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధిలో తాను ముందుండి పని చేస్తామన్నారు. ఉన్ని తో తయారు చేసే వస్త్రాలను కేంద్ర బలగాలకు హాస్పటల్ కు రైల్వే లకు ఇచ్చే వస్త్రాలను గొంగళ్ళ పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి చూపించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారు చాలా మహిమగల అమ్మవారు అని ఇక్కడ కోరిన కోర్కెలు తీర్చే ఇంటి ఇలవేల్పుగా లక్షలాదిమంది భక్తిప్రపత్తులతో దర్శించుకునే తెలంగాణలో అతి ముఖ్యమైన దేవాలయం కొండ పోచమ్మ అని టీటీడీ ద్వారా ఫంక్షన్ హాల్స్ దేవాలయ అభివృద్ధి కొరకు ఎంపీ నిధులు కేంద్ర నిధులు తో దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వకుండా అమ్మవారిని మోసం చేశారన్నారు. కెసిఆర్ మనసుల్ని కాదు దేవుళ్లను మోసం చేసిన వారిలో నిలిచిపోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కురుమ సంఘం నాయకులు పెద్దపురం నరసింహ, మాజీ సర్పంచ్ రమేష్ పులి బాలచంద్రం, కుల బీరయ్య సిద్దల రవి ,సంఘపు అనిల్, కామల్ల భూమయ్య, రాజు, బింగి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రాణాలు తీస్తున్న వాహనాలు

**- భారీ,అతిభారీ వాహనాలకు నగరంలోకి అనుమతి లేదు**

**- ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు- హకీంపెటలో సూచి బోర్డు ఏర్పాటు**

**- నియమాలు పాటించాలని వాహన యాజమాన్యం,డ్రైవర్లకు సూచన**

హైదరాబాద్, మార్చి 4 ప్రజాకలం ప్రతినిధి

హైదరాబాద్ పట్టణంలోకిని భారీ వాహనాలకు అనుమతి లేదని ట్రాఫిక్ నార్త్ జోన్ ఏసీపీ శంకర్ రాజు వెల్లడించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ .సీ వీ ఆనంద్ , అడిషనల్ కమిషనర్ ట్రాఫిక్ జోయెల్ డెవిస్ , డి సి పి ట్రాఫిక్ 1 రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధు బాబు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి చర్యలు చేపట్టారు. అందులో భాగం తిరుమలగి శివారులోని హకీంపేట్ నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ వద్ద భారీ ,అతి భారీ వాహనములు హైదరాబాద్ నగరంలోని ప్రవేశించకుండా ఉండేవిధంగా సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. భారీ వాహనములు నగరములోనికి ఇష్టానుసారంగా రావడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు.దీనికి తోడు రోడ్డు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నట్లు వివరణ ఇచ్చారు.దీనితో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరగడంతో పాటు బాధిత కుటుంబాలు రోడ్డున పడినట్లు స్పష్టం చేశారు. భారీ వాహనాలతో ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడటంతో అత్యవసర సమయాల్లో ప్రయాణికులు గమ్యస్థానాలకు సరైన సమయంలో చేరుకోవడం లేదని వివరించారు.

ఇన్ని సమస్యలను గుర్తించిన హైదరాబాద్ కమిషనర్ భారీ అతి భారీ వాహనాలను నగరంలోకి రాకుండా నిషేధిస్తూ ఉత్తర్వులను జారిచేశారని తెలిపారు.ఈ సందర్భంగా హకీంపేట్ గ్రామ శివారులో పెద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేశారు.

భారీ వాహనాల యజమానులు , డ్రైవర్లు సూచిక బోర్డులో పొందుపరిచిన నిర్ణీత సమయాల్లో




సమయాలలో మాత్రమే నగరం లోకి ప్రవేశించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ శ్రీ రెడ్డి నాయక్, హెడ్ కానిస్టేబుల్ దీను ప్రకాష్, కానిస్టేబుల్ రవి కాంత్ ,వెంకట రమణ మహేష్ లు పాల్గొన్నారు.

# గ్రేటర్ అభివృద్ధికి 300 కోట్లు ఖర్చు

## కంటోన్మెంట్ లో 60 లక్షలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన

సికింద్రాబాద్ కంటోన్మెంట్: మార్చ్4 ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గం లోని 150 మోండా డివిజన్,ఈస్ట్ మారేడ్‌పల్లి హనుమాన్ దేవాలయం వద్ద, నర్సరీ పార్క్ ఎదురుగా దాదాపు 60 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం పనులను మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి, కార్పొరేటర్ కొంతం దీపికా నరేష్, భానుక మల్లికార్జున్ తో కలిసి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, నగర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెలా 300 కోట్ల రూపాయలు కేటాయిస్తుందని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డిసి సమ్మయ్య, ఈఈ సుబ్రమణ్యం, ఏఈ చంద్రశేఖర్ తో పాటు, స్థానిక 150 డివిజన్ కు చెందిన పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# దళిత సంఘాల జేఏసీ నాచారం డివిజన్ కన్వీనర్ గా కరాటే శ్రీరామ్

మల్కాజిగిరి,మార్చ్04(ప్రజా కలం ప్రతినిధి)



దళిత సంఘాల జేఏసీ నాచారం డివిజన్ కన్వీనర్ గా వీరారెడ్డి నగర్ కు చెందిన కరాటే శ్రీరామ్ ను నియమించినట్లు దళిత సంఘాల జేఏసీ నాయకులు ప్రకటించారు.ఈ మేరకు బి ఏస్ ఏ కార్యాలయంలో మ నల్లా రాధాక్రిష్ణ నియామక పత్రాన్ని కరాటే శ్రీరామ్ కు అందించారు.బి ఏస్ ఏ కార్యాలయం లో దళిత సంఘాల జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ఉప్పల్ నియోజకవర్గం లో దళిత సంఘాల జేఏసీ ని పూర్తి స్థాయిలో విస్తరించాలని నిర్ణయించారు.బహుజన రాజ్యాంగ పితామహుడు కాన్షిరాం జయంతి మార్చి 15న ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా కరాటే శ్రీరామ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో గొప్ప అవకాశం ఇచ్చిన జేఏసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో నాచారం డివిజన్ పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల బాగుకోసం ఆలోచించే ప్రధాని నరేంద్ర మోడీ

## బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి

మల్కాజిగిరి,మార్చ్04,(ప్రజా కలం ప్రతినిధి)

మహిళల కోసం మహిళల ఆరోగ్యం కోసం ఎన్నో కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి అన్నారు.తిరుమలగిరిలో జన ఔషధ కేంద్రాల నిర్వహకులు గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో జన ఔషధీ వారోత్సవాల్లో



భాగంగా మంగళవారం మాతృ శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,డాక్టర్ మీనాక్షి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమణారెడ్డి నాయకత్వంలో మహిళల ఆరోగ్యం కోసం,వారికి సానిటరీ నాప్కిన్స్ అందజేయడం,ఆరోగ్య శుభ్రత గురించి అవగాహన కల్పించడం అభినందించదగ్గ విషయం అన్నారు.మహిళల బాగా కోసం,భారతదేశ ప్రజలకు తక్కువ ధరకే మందులను అందించాలని ఆలోచించే ప్రధాని నరేంద్ర మోడీ జన ఔషధీ కేంద్రాలను తీసుకువచ్చారన్నారు.మహిళల ఆరోగ్యం మరియు సంక్షేమం గురించి తీసుకున్న గొప్ప కార్యక్రమమే మాతృ శక్తి కార్యక్రమాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# రామకోటి రామరాజు చేపట్టిన కోటి తలంబ్రాల దీక్ష అద్భుతం

## హర్యానా గవర్నర్ బడారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు వడ్లను ఓలిచి రామభక్తిని చాటుకున్నారు



గజ్వేల్ నియోజకవర్గం:04 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

భద్రాచల సీతారాముల కల్యానానికి గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గోటి తలంబ్రాలను ప్రతి సంవత్సరం లక్షల మంది భక్తులచే ఓలిపించి అందిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవపూర్ మండలం కొండపోచమ్మ దేవాలయం వద్ద హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటి వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకి అక్కడే అందజేసి రామభక్తిని చాటుకున్నారు. రామకోటి రామరాజు చేస్తున్న శ్రీరామ సేవలు అమోఘం అని కొనియాడారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ ఎంత బిజీగా ఉన్న కూడా నాలో రామభక్తికి నమస్కరించి వారు సమయాన్ని ఇవ్వడం సంతోషకరం అన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com